


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 10-10-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 27 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### రాఫెల్ ఒప్పందాన్ని మొదటిగా

## అనిల్ అంబానీకే అప్పగించారు

- బిజెపిది విశ్వాస ఘాతుక పాలన
- ప్రేమ, ఐకమత్యంతో కూడిన పాలన మేమందిస్తాం
- కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ



జైపూర్: రాఫెల్ వివాదం నుంచి గుజరాత్ సామూహిక వలసల వరకూ వివిధ అంశాలపై ప్రధాని మోదీ తీరును కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఎండగట్టారు. రాఫెల్ ఒప్పందాన్ని హిందుస్థాన్ ఏరోనాటిక్ లిమిటెడ్ (హెచ్ఎఎల్) నుంచి లాక్కుని అనిల్ అంబానీకి ఇచ్చారంటూ తప్పుపట్టారు. రాజస్థాన్‌లోని ధోల్‌పూర్‌లో మంగళవారం నిర్వహించిన బహిరంగ సభలో రాహుల్ మాట్లాడుతూ, రూ.45,000 కోట్ల మేరకు బకాయిలు ఉన్న అనిల్ అంబానీకి 'హాల్' నుంచి గుంజుకున్న రాఫెల్ ఒప్పందాన్ని మోదీ కట్టబెట్టారని చెప్పారు. ఇదే విషయాన్ని తాను పార్లమెంటులో ప్రశ్నించినప్పుడు మోదీ తన కళ్లలో కళ్లు పెట్టి చూడలేకపోయారని అన్నారు. ఒక్కో రాఫెల్ యుద్ధ విమానం ధరను రూ.526 కోట్ల నుంచి రూ.1,600 కోట్లకు ప్రధాని పెంచేశారని ఆరోపించారు. రాఫెల్ ఒప్పందం ఖరారుకు ప్రధాని స్వయంగా అంబానీని తరువాయి 2లో..

## పనిచేస్తున్న బ్యాంకుకే కన్నం..

**బ్యాంక్ అధికారి అరెస్టు .. కుటుంబ సభ్యుల ఖాతాల్లోకి రూ. 58 లక్షలు..**

సికింద్రాబాద్: తప్పుడు మార్గాల్లో సంపాదనపై దృష్టి సారించి పని చేస్తున్న బ్యాంకుకే కన్నంవేసిన ఓ ప్రబుద్ధుణ్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి రూ. 56 లక్షలకు పైగా సొత్తును స్వాధీనం చేసుకున్నారు. చందానగర్‌కు చెందిన పారోల్ సుబ్రమణ్యన్ మురళి సికింద్రాబాద్‌లోని ఏపీ మహాజన్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌లో సీనియర్ మేనేజర్‌గా పని చేస్తున్నాడు. అక్రమార్జనపై దృష్టి సారించిన మురళి.. కుటుంబ సభ్యుల పేరుపై తీసిన ఖాతాలలోకి తప్పుడు మార్గంలో పెద్ద మొత్తంలో డబ్బులు తరలించాడు.

ఆర్టీజీఎస్, ఎన్డీఎఫ్‌టీ ద్వారా అనైతిక లావాదేవీలు కొనసాగించిన మురళి.. మొత్తం 35 అకౌంట్లలోకి రూ. 58,49,566ను డిపాజిట్ చేశాడు. సీనియర్ మేనేజర్లకు అనుమానం వచ్చి పోలీసులను ఆశ్రయించడంతో ఉత్తర మండలం టాస్క్‌ఫోర్స్ అధికారులు ప్రత్యేక తరువాయి 2లో..

### నేటి నుంచే కనకదుర్గమ్మ సన్నిధిలో

## దసరా ఉత్సవాలు



విజయవాడ : బుధవారం నుంచి కనకదుర్గమ్మ దేవస్థానంలో దసరా ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 14న మూలా నక్షత్రంలో సరస్వతీదేవి అవతారంలో కనక తరువాయి 2లో..

## తితిదే పాలక మండలి కీలక నిర్ణయాలు

- టీటీడీ ఉద్యోగులను పరకామణి విధులకు వేయరాదు
- తిరుమల ఉద్యోగులను తిరుపతికి బదలీ చేయాలి



తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి భేటీ ముగిసింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తితిదే ఉద్యోగులకు పరకామణి విధులకు తరువాయి 2లో..

## వేల కోట్లున్న ప్రతీ ఒక్కరూ సీఎం కాలేరు

**ముందస్తు ఎన్నికలపై జనసేన కసరత్తు .. 16న టీ-నేతలతో సమావేశం!**



హైదరాబాద్: తెలంగాణలో డిసెంబర్ 7న జరగబోయే ముందస్తు ఎన్నికల్లో పోటీ చేసే అంశంపై జనసేన కసరత్తు ప్రారంభించింది. ఏపీలో పర్యటనలతో బిజీబిజీగా గడుపుతున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలంగాణ ఎన్నికలపై దృష్టి పెట్టారు. పోటీ చేయాలా.. వద్దా.. అసలు పోటీ చేస్తే ఎన్ని స్థానాల్లో పోటీ చేయాలి.. ఇలాంటి ఎన్నో ప్రశ్నలు జనసేన పార్టీకి సవాల్‌గా మారాయి. ఇదిలా ఉంటే.. జనసేన తెలంగాణ నేతలు మాత్రం 30 నుంచి 40 స్థానాల్లో పోటీ చేయాలని పవన్‌పై ఒత్తిడి చేస్తున్నట్లు తెలిసింది.

ఈ నేపథ్యంలో.. జనసేన అధినేత పవన్ తెలంగాణ పార్టీ ముఖ్య నేతలతో ఈ నెల 16న సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో అసలు పోటీ చేయాలా... వద్దా.. పవన్ తరువాయి 2లో..

## విశాఖలో ముగ్గురికి స్వైన్‌ఫ్లూ

**విస్తరిస్తున్న మహమ్మారి జ్వరాలు**



విశాఖపట్నం: స్వైన్‌ఫ్లూ మహమ్మారి విశాఖ నగరంలో ముగ్గురికి సోకినట్లు నిర్ధారణ అయ్యింది. వీరిలో 15 ఏళ్ల బాలిక నగరంలోని ఛాతి ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. మరో ఇద్దరు నగరంలోని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. జ్వర బాధితుల్లో ఓ ఐపీఎస్ అధికారి కూడా ఉన్నట్లు సమాచారం. ముగ్గురికీ కేజీహెచ్ వైరాలజీ ప్రయోగశాలలో నిర్ధారణ పరీక్షలు చేయగా తరువాయి 2లో..

## 'మావో' లొంగుబాటు

- భార్య వినోదినితో పోలీసు స్టేషన్‌లో హాజరు
- మావోయిస్టుల్లో స్వార్థం పెరిగిపోయింది
- ప్రజాప్రతినిధులను హతమార్చడం సరికాదు
- మావోయిస్టు పురుషోత్తమ్ సంచలన ఆరోపణలు




హైదరాబాద్: మావోయిస్టు పార్టీ నాయకత్వంలో స్వార్థం పెరిగిపోయిందని పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు పురుషోత్తమ్ అన్నారు. ఈరోజు మహిళా మావోయిస్టు వినోదినితో కలిసి ఆయన హైదరాబాద్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. మావోయిస్టులపై సంచలన ఆరోపణలు చేశారు. తాను 1969, 1972లో తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొన్నానని.. రామకృష్ణ, గణపతితో 25ఏళ్లుగా కలిసే తిరిగినట్లు పురుషోత్తమ్ తెలిపారు. మావోయిస్టు అగ్రనాయకత్వంలో 20ఏళ్ల క్రితం పరిస్థితి వేరుగా ఉండేదని.. ఇప్పుడు వారిలో స్వార్థం పెరిగిపోయిందన్నారు. పదేళ్లుగా తమను నిర్లక్ష్యం చేశారని.. అగ్ర నాయకత్వానికి లేఖలు రాసినా పట్టించుకోలేదన్నారు. తమను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. వినోదిని ఆరోగ్యం దెబ్బతిన్నా పట్టించుకోలేదని.. కనీసం ఆమె చేతివంట తిన్న విశ్వాసం కూడా వారికి లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇద్దరు ప్రతినిధులను హత్య చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఓ వైపు మావోయిస్టు అగ్ర నాయకత్వం నిర్లక్ష్యం చేయడం.. మరోవైపు ఆరోగ్యం సహకరించకే లొంగిపోయినట్లు పురుషోత్తమ్ తెలిపారు.

## వచ్చే నెలలో పోలవరం గేట్ల అమరిక ప్రారంభం



**మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**

పోలవరం: పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వేలో వచ్చే నెలలో గేట్ల అమరిక ప్రారంభిస్తామని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు.

మంగళవారం పోలవరం ప్రాజెక్టును సందర్శించిన ఆయన అక్కడ ఆయన పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2019 జూన్ నాటికి గ్రావిటీ ద్వారా నీరు విడుదల చేసేందుకు పనులు ముమ్మరం చేసినట్లు వెల్లడించారు. మరో 5 లక్షల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేస్తే స్పిల్‌వే నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు.

మంత్రి వెంట సీఈ వి.శ్రీధర్, నవయుగ కంపెనీ ఎండీ కె.శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## నేనున్నాను.. బాధితులకు జగనన్న భరోసా..

- రాష్ట్రాభివృద్ధి జగన్‌కే సాధ్యం
- జన్మభూమి కమిటీల పేరిట దోపిడి
- వైఎస్సార్ సీపీ నాయకుల వెల్లడి
- అనంతవాహినిలా ప్రజా సంకల్ప యాత్ర
- పార్టీలోకి వలసల పర్వం
- అందరికీ ఆహ్వానం పలికిన జగనన్న



గజపతినగరం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున నాయకుల చేరికలు కొనసాగుతున్నాయి. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల సత్తా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్‌రెడ్డికి ఉందని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. ఆయన నాయకత్వంలో పనిచేసేందుకు ఉవ్విళ్లూరుతున్న నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు. తాజాగా టీడీపీ సీనియర్ నేత పెంటయ్యతో పాటు వందలాది మంది అనుచరులతో కలిసి మంగళవారం గజపతినగరం మండలం ముచ్చర్లలో ప్రజాసంకల్పయాత్రలో ఉన్న వైఎస్ జగన్ సమక్షంలో పార్టీలో చేరారు. వారందరికీ వైఎస్ జగన్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అనంతరం పెంటయ్య మీడియాతో మాట్లాడుతూ 30 ఏళ్లుగా టీడీపీకి సేవ చేస్తున్నానని, అయినా పార్టీలో ఎలాంటి గౌరవం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జన్మభూమి కమిటీల పేరుతో విపరీతమైన దోపిడీ చేస్తున్నారని ఆగ్రహించారు. వైఎస్ జగన్ తరువాయి 7లో..

### బీచ్ రోడ్డు అభివృద్ధికి

## సమగ్ర కార్యాచరణ ప్రణాళిక

- అక్టోబర్ 18, 19 తేదీల్లో భీమిలి ఉత్సవ్ నిర్వహణకు ఏర్పాట్లు
- బీచ్ రోడ్డులో విఎంఆర్‌డిఎ ఇంటిగ్రేటెడ్ మ్యూజియం నిర్మాణ పనులు వేగవంతం
- టిడ్కో హౌసింగ్ ప్రాజెక్టుకు కొమ్మాది, ట్రై జంక్షన్లలో భూసేకరణ పనులు వేగవంతం
- రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం: కోస్టల్ బ్యాటరీ నుండి భీమిలి వరకు ఉన్న బీచ్ రోడ్డును పర్యాటక రంగంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు విఎంఆర్‌డిఎ., జివిఎంసి, పర్యాటక శాఖలు చేపట్టాల్సిన ప్రాజెక్టులు, తరువాయి 2లో..





# 11 నుండి రాష్ట్ర స్థాయి ఆహ్వాన నాటిక ప్రదర్శనలు



అనకాపల్లి : ఈనెల 11 నుండి పట్టణంలో గౌరీ సేవా సంఘం మళ్ల జగన్నాధ కళ్యాణ మండపంలో ఉభయ తెలుగురాష్ట్రాల స్థాయి ఆహ్వానపు నాటిక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని, శతకం పట్టు కనకదుర్గ అమ్మవారి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ దాడి జయవీర్ తెలియజేసారు. ముందుగా నాటిక ప్రదర్శనల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సోదర సంక్షేమ సమితి సభ్యులు కెఎం నాయుడు ఆద్వర్యంలో ఈ నాటికల ప్రదర్శన ఉంటుందన్నారు. 11 నుండి రోజు తప్పించిరోజు రెండు నాటికలు చొప్పున 18 వ తేదీ వరకు ప్రదర్శించడం జరుగుతుందన్నారు. 11 న సాయంత్రం 6 గంటలకు విజయవాడ జనశ్రేణి వారి గుర్తు తెలియని శవం, రాత్రి 8 గంటలకు ప్రకాశం జిల్లా వింజనంపాడు స్నేహ ఆర్ట్స్ కు చెందినన చేజారితే? అనే నాటక ప్రదర్శనలు ఉంటాయన్నారు. అలాగే 13న హైదరాబాద్ వారి మనిషి మంచోడు 8 గంటలకు యాది నాటకాల ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 15న గర్భగుడి నదిపర్కాలు నాటికలు ప్రదర్శన, 17న పచ్చచంద్రుడు, గాలి గోపురం, 18న తలుపులు తెరిచే ఉన్నాయి, బందాల బరువెంత అనే నాటకాల ప్రదర్శన జరుగుతుందన్నారు. గౌరీ సేవా సంఘం ప్రోత్సాహంతో కీ॥శే॥ కర్రి రమేష్ జ్ఞాపకార్ధం ఆయన తండ్రి సన్యాశినాయుడు ఆర్ధిక సహకారంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నది చెప్పారు. ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. కళాభిమానులు ఈ కార్యక్రమాలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని జైవీర్ విజ్ఞప్తి చేసారు.

ఈ కార్యక్రమంలో కొణతాల బాబూరావు, కొణతాల మురళీ, కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, ఎస్ఎల్ జిసి సన్యాశిరావు, పివి రమణ, కొణతాల మురళీకృష్ణ, దాడి కృష్ణ, కె.ఎం. నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఏరుదాటారు...తెప్ప తగలెడుతున్నారు

## దేశంపై బిజెపి విమర్శ

విజయనగరం: గత ఎన్నికల్లో నరేంద్రమోదీ ప్రభంజనం చూసే తెలుగేదశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పొత్తు పెట్టుకుని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చారని నేడు అదే ప్రధానమంత్రిని విమర్శించడం దారుణమని భారతీజయజనతాపార్టీ జిల్లా అధ్యక్షులు పెద్దిండి జగన్మోహనరావు అన్నారు. మంగళవారం స్థానిక ప్రైవేట్ హెూటల్‌లో జరిగిన మీడియా సమావేశంలోఆయన మాట్లాడారు.ఈ రాష్ట్రంలో భారతీయజనతాపార్టీని బలోపేతం చేసేందుకు నరేంద్రమోదీ దృష్టి పెట్టారని తెలిపారు. ఈ రాష్ట్రానికి రావలసిన ప్రయోజనాలపై కేంద్రం దృష్టికి అమిత్‌షా తీసుకెళ్లారని వాటిని నరేంద్రమోదీ అమలు చేస్తారని తెలిపారు.పార్టీ నాయకులు పాకలపాటి సన్యాసిరాజు మాట్లాడుతూ గత ఆరు మాసాలుగా ప్రతీ పత్రికల్లో, టివి ఛానళ్లలో ప్రధానిని, భాజపాను విమర్శించే పనిలో తెదేపానేతలున్నారని, ప్రధానిపై విమర్శలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై దేశద్రోహం కేసు నమోదు చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎంతో అన్యాయం జరిగనట్లు, భాజపాను నరేంద్ర మోదీని ఆంధ్ర ప్రజలకు అన్యాయం చేస్తున్నారని చిత్రీకరించి వారిని రెచ్చగొట్టేప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.నరేంద్రమోదీ స్వయంగా వచ్చి అమిత్‌షా ను 175 నియోజకవర్గాల్లో పర్యటించమని ఆదేశించారని, అమిత్‌షా అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం రాజధాని నిర్మాణం పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రాజధాని నిర్మాణానికి చంద్రబాబు సెస్ పేరుతో 12వేలకోట్ల రూపాయలు వసూలు చేసారని అయినప్పటికీ ఒక్క కార్యాలయం శంకుస్థాపన చేపట్ట లేదన్నారు. కేంద్రప్రభుత్వం విడుదల చేసిన నిధులు ఖర్చు పెట్టనందువల్లే అవ్వి వెనక్కి వెళ్లాయని తెలిపారు. ప్రభుత్వం కేంద్రంనుంచి వచ్చిన నిధులు ఎందుకు ఖర్చుపెట్టలేదో ప్రజలకు చెప్పాల్సిన అవసర ముందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం పాలనలో వైఫల్యం చెందిందని ఆ వైఫల్యాన్ని బిజెపిపై రుద్దటం సరికాదన్నారు.ఈ సమావేశంలో భారతీయజనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి పావని,సత్తి అచ్చిరెడ్డి, భవిరెడ్డి శివప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ థియరీ పరీక్షలు వాయిదావేయాలి

## కలెక్టర్‌ను కోరిన భీశెట్టి

విజయనగరం: జిల్లాలో విజయదశమితో పాటు ఎంతో ఘనంగా నిర్వహించే పైడితల్లి అమ్మవారి జాతర, విజయనగరం ఉత్సవాల్లో ప్రజలు, జిల్లాకివచ్చే అతిధులతో పట్టణం ఎంతో సందడి నెలకొంటుందని ఈ సంధర్భంలోనే ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలోని నిర్వహించే ఇంటర్‌మీడియట్ మొదటి సంవత్సరం సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయని వీటిని రద్దుచేసి ఇంటర్ విద్యార్థులకు వెసులబాటు కల్పించాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ జిల్లా కలెక్టర్‌ను కోరారు. అలాగే పర్యాటకరంగం అభివృద్ధి చేస్తామనే నెపంతో రైతు కుటుంబాల పొట్టను కొట్టే ప్రయత్నం ప్రభుత్వం చేస్తే లోక్‌సత్తా పార్టీ చూస్తూ ఊరు కోదని, కోనసీమను తలపించే పచ్చటి పొలాలున్న ఎస్.కోట, గంట్యాడ, మండలాల సరిహద్దుభూముల్లో ఐదువందలఎకరాలు ప్రభుత్వం సేకరించడం సరిదాకని కలెక్టర్ దృష్టికి బాబ్జీ తీసుకెళ్లారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయ కులు తాత్రాజు రాజారావు, బూడి సన్యాసి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సన్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ



భీమునిపట్నం : స్థానిక సన్ స్కూల్ విద్యార్థులు ఎస్.జి.ఎఫ్.ఎపి సి.ఎం.కప్ రాష్ట స్థాయి అథేలిటిక్ పోటీలకు తొమ్మిదవ తరగతి చదువుచున్న విద్యా ర్థులు 400 మీటర్ ల పరుగు లో బి.భరత్ మొదటి స్థానం, 200 మీటర్ ల పరుగు లో కె.మహేంద్రకు రెండవ స్థానం, 3000 మీటర్ ల నడక లో కె.హరిబాబు కు మొదటిస్థానం అలాగే బాలిక ల విబాగం లో తొమ్మిదవ తరగతి చదువుతున్న డి.అనితశ్రీ 3000 మీటర్ ల నడక రెండ వ స్థానం వచ్చిందని అలాగే యోగాలో ఎం.హేమంత్, వి,బాస్కర్ రెడ్డి,ఎస్.బార్గవి లు అథేలిటిక్ యోగా ల్లో ఏడుగురు విద్యార్థులు ఎంపిక అయ్యారని సన్ స్కూల్ డైరెక్టర్ కైతపల్లి శ్రీనివాసరావు తెలిపారు. విశాఖ పట్నం లో ఈ నెల ఏడు న ఆర్.కె బీచ్ యోగా విలేజ్ లో జరి గిన జిల్లా యోగా చాంపియన్ పోటిల్లో తొమ్మిదవ తరగతి చదువుతున్న ఎ.విద్యాసాగర్, ఎనిమిద వ తరగతి చదువుచున్న ఎస్.వంశీ విద్యార్థులు నెల్లూరులో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని ఆయన అన్నారు.సన్ స్కూల్ లో జరిగిన అబినందన సభ లో ఆయన మాట్లాడుతూ ఇంత మంది విద్యార్థులు సన్ స్కూల్ నుండి ఎంపిక అవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సన్ స్కూల్ కి ఇది ఎంతో గర్వకారణం మని తెలిపారు.ఇంతటి విజయాలకు కారణ మైన స్కూల్ వ్యాయమ ఉపాద్యాయులు అరుణ్ కుమార్ , లక్ష్మి ,రాజులను విద్యార్థులను అభినందించారు.


GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

Bheemili ZONE

'e' Procurement Short Tender Notice No.15/2018-19/EE-VIII(Works)/DB/Dt:09.10.2018 &

Tender Notice No.15/2018-19/EE-VIII(Works)/DB/Dt:09.10.2018

Number of works
Sl. No. 01 : 1 Work
Sl. No. 02 : 1 Work

Value of Works (ECV)
Rs.21335.00
Rs.290028.00

| | For Sl. No.01 | For Sl. No.02 |
|---|---|---|
| Down Load Starting Date & Time | 10-10-2018 @ 4.00 PM | 10-10-2018 @ 4.00 PM |
| Down Loading Ending Date & Time | 20-10-2018 @ 3.00 PM | 29-10-2018 @ 3.00 PM |
| Last date of Submission of Bid | 20-10-2018 @ 3.30 PM | 29-10-2018 @ 3.30 PM |
| Date of opening of Tenders | 20-10-2018 @ 3.35 PM | 29-10-2018 @ 3.35 PM |

The interested parties can obtain the copy of the tender notice in all working hours and days from the Executive Engineer-VIII, Bheemili ZONE. The Bidders may also participate in the tenders by down loading the tender schedules from corporation website www.apeprocurement.gov.in

E.E-VIII(W)


# విజయగణపతికి ప్రత్యేక పూజలు



విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో మంగళవారం ఉదయం విజయగణపతికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. హస్తా నక్షత్రాన్ని పురస్కరించుకుని మహాగణపతికి స్నపనము, అభిషేకము, అర్చన మరియు ప్రత్యేక పూజలను దేవాలయం అర్చకులు చాణక్య, హర్ష, అనిల్, ప్రసాద్, సురేష్‌ల ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ గావించారు. ఈ ఉత్సవంలో ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు,ఆలయ పరిపాలనాధికారి ఉమామహేశ్వరరావు, ఎం వి రమణ, భక్తులు పాల్గొన్నారు.

# వేగావతి నదిలో బాలుర శవాలు

## వేగావతిలో పడి ఇద్దరు మృతి



విజయనగరం: జిల్లాలో బొబ్బిలి సమీపాన గల ఎం.వణుకు వలస గ్రామానికి చెందిన నాని, రిషి అనే ఇద్దరు బాలురు వేగావతిలో ఈతకి వెళ్ళి మృతి చెందారు. సోమవారం ఉదయం వెళ్ళిన ఇద్దరు బాలురు కన్పించకపోవడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసును బొబ్బిలి గౌతమిషాలిని ఆధ్వర్యంలో దర్యాప్తు చేశారు. మంగథవారం ఉదయం వేగావతి నది ప్రవాహాన్ని పరిశీలించగా గాలింపు చర్యలు చేపట్టారు. ఒక తెల్ల క్వారీగోతిలో ఇద్దరి శవాలు కన్పించాయి. ఇద్దరు శవాలను పంచనామా చేసి తల్లిదండ్రులకు అప్పగించారు.

## బిసి,మైనార్టీల సబ్‌ప్లాన్ కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యం

విజయనగరం: 2019 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే బిసి మైనార్టీలకు పదివేలకోట్ల రూపాయలతో సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసి వారి సామాజిక,ఆర్థికాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని విజయనగరం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోలశ్రీనివాసరావు అన్నారు. విజయనగరం మున్సిపాల్టీ పరిధిలో గల 33వవార్డులో ఇంటింటా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో ఆయన పాల్గన్నారు.ఈసంథర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీ ముస్లింలకు 4శాతం రిజర్వేషన్ల కల్పించడం యువత కాంగ్రెస్‌పార్టీకే చెందుతుందన్నారు. యుపిఎ ప్రభుత్వం సోనియా గాంధీ నాయకత్వంలో ఆనాటి ప్రధఆనమంత్రి మన్మోహన్ సింగ్ సచార్ కమీషన్ ద్వారా ముస్లింలకు ఆర్థిక, సామాజిక న్యాయం చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌సీసెల్ చైర్మన్ బంగ భానుమూర్తి, శనమునేటి శ్రీనివాస్, దాసిరెడ్డి నాని, సుంకరిసతీష్ తదిరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

## మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ

విజయనగరం : పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ తెలిపారు. ఈమేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముసిడిపల్లి పథకం వద్ద నీటిపంపింగ్ వ్యవస్థ సక్రమంగా జరగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజల ఇబ్బందులను తొలగించడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లును చేస్తున్నామన్నారు. తాటిపూడి జలాశయం నుండి ముసిడిపల్లి పథకం పంపింగ్ హౌస్ వరకు సైఫన్ పైపులు ద్వారా నీటిని విడుదల చేయమని జిల్లా కలెక్టర్‌కి విన్నవించామన్నారు. ప్రస్తుతం తాటిపూడి జలాశయంలో 271 అడుగుల ఎత్తులో నీటిమట్టం ఉందని, ఆరు ఇంచీల సైఫన్ పైపు ద్వారా నీటిని క్రిందకి విడుదల చేస్తే రైతులకు వచ్చే ఇబ్బంది ఏమీ ఉండదన్నారు.

మొదటి పేజీ తరువాయి

## బీచ్ రోడ్డు అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక

నిర్వహించ వలసిన పనులపై స్పష్టతతో కూడిన సమగ్ర కార్యాచరణ ప్రణాళికను వారం రోజుల్లో రూపొందించాలని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ అతిధి గృహంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, విఎంఆర్‌డిఎ కమిషనర్ పి. బసంత కుమార్, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ రాధాకృష్ణమూర్తి, జిల్లా పర్యాటక శాఖ అధికారి పూర్ణిమదేవి తదితరులతో మంత్రి సమావేశమై బీచ్ రోడ్డు అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రకృతి అందాలతో అలరారే విశాఖ సాగర తీరంలోని బీచ్ రోడ్డును పర్యాటక రంగంగా మరింత అభివృద్ధి పర్యాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. అన్ని శాఖల సమన్వయ లోపంతో పనులు మందకొడిగా సాగుతున్నాయని, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను మంత్రి ఆదేశించారు. అందుకు సంబంధించిన మ్యాప్‌ను రూపొందించామని, పనులు చేపట్టాలన్నారు. గీతం .యూనివర్శిటీ వద్ద చేపట్టిన అభివృద్ధి పనులను ఉదాహరణగా తీసుకుని అదే విధంగా భీమిలి వరకు బీచ్ రోడ్డును తీర్చి దిద్దాలన్నారు. ఆర్‌కే బీచ్ రోడ్డులో అభినృద్ధి పనులను అనుసంధానం చేస్తూ తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ మ్యూజియంను పనులను వేగవంతం చేయాలన్నారు. స్థానికుల సమస్యలను పరిష్కరిస్తూ సాధ్యాసాధ్యాలను వారికి వివరిస్తూ పనులు పూర్తి చేయాలన్నారు. విశాఖ వేలి, దొరతోట రోడ్డు విస్తరణ పనులను శరవేగంగా అభివృద్ధి పర్చాలన్నారు. టిడ్కో హౌసింగ్ ప్రాజెక్టులకు భూసేకరణ పనులకు సంబంధించి కొమ్మాది, ట్రై జంక్షన్‌ల వద్ద భూసేకరణ పనులను త్వరగా చేపట్టాలన్నారు.

అక్టోబర్ 18, 19 తేదీల్లో భీమిలి ఉత్సవ్

ప్రతీ ఏడాది భీమిలి ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లే ఈ ఏడాది కూడా అక్టోబర్ 18, 19 తేదీల్లో భీమిలి ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ రాధాకృష్ణమూర్తి తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా పడవలు, ముగ్గులు, ఆటలపోటీలు, కబడ్డీ తదితర పోటీలను సమర్ధవంతంగా నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

విఎంఆర్‌డిఎ కార్యదర్శి శ్రీనివాస్, చీఫ్ అర్బన్ ప్లానర్ భవానీ శంకర్, సూపరింటెండెంట్ ఇంజనీర్ రవి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## రాఫెల్ ఒప్పందాన్ని మొదటిగా అనిల్ అంబానీకే అప్పగించారు

తన వెంట పెట్టుకుని వెళ్లారని చెప్పారు. తన జీవితంలో ఎప్పుడూ ఒక్క విమానం కూడా తయారు చేయని అనిల్ అంబానీకి ఈ డీల్ ఎలా ఇచ్చారని ఎద్దేవా చేశారు.

యూపీఏ ప్రభుత్వం గతంలో 126 రాఫెల్ ఫైటర్ జెట్ల కొనుగోలుకు ఒప్పందాన్ని ఖరారు చేయగా, మోదీ ప్రభుత్వం అంతే మొత్తానికి కేవలం 36 ఎయిర్‌క్రాఫ్ట్‌లు కొన్నారని అన్నారు. నిరర్థక ఆస్తుల వ్యవహారంపైనా రాహుల్ దాడి సాగించారు. దేశంలో అత్యంత సంపన్నులైన నీరవ్ మోదీ, విజయ్ మాల్యా, మెహుల్ చోక్సీల వంటి వారికి రూ.3 లక్షల కోట్ల రుణాలను మోదీ మాఫీ చేశారని చెప్పారు. మెహుల్ చోక్సీనైతే ప్రధాని 'మెహుల్ భాయ్' అంటూ సంబోధిస్తుంటారని అన్నారు. రైతుల రుణాలు మాఫీ చేయమని పదేపదే తాను ప్రధానికి విజ్ఞప్తి చేసినా ఆయన ఒక్క మాటైనా మాట్లాడిన పాపాన పోలేదన్నారు. సంస్కరణల పేరుతో తీసుకు వచ్చిన నోట్ల రద్దు, జీఎస్టీతో ఆర్థిక వ్యవస్థ దెబ్బతిందన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని చెప్పిన ప్రధాని అందుకు ప్రతిగా చిన్న వ్యాపారాలను తొక్కేసారని, ఆయన తీసుకువచ్చిన సంస్కరణలన్నీ కేవలం 15 నుంచి 20 మంది పారిశ్రామికవేత్తలకే ఉపయోగపడ్డాయని ఆరోపించారు.

విశ్వాసఘాతుకం...

గుజరాత్ నుంచి ఇతర రాష్ట్రాల కార్మికులు పెద్దఎత్తున వెళ్లిపోతుండటంపై రాహుల్ విమర్శలు గుప్పించారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ యువకులపై గుజరాత్‌లో దాడులు చేస్తూ, అమానుషంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 'ఉద్యోగాలిస్తారని నరేంద్ర మోదీని మీరు నమ్మారు. ఆయన మీ విశ్వాసంపై దెబ్బకొట్టారు' అని అన్నారు. 'మేము ప్రజాపాలన అందిస్తాం. ప్రేమ, ఐకమత్యంతో మా పాలన ఉంటుంది. వారు మాత్రం విద్వేషం చిందిస్తారు. వాళ్లు తమ మనసులోని మాట చెబుతారు. మేము మాత్రం ప్రజల మనసులోని మాట వింటాం' అని ఆయన పేర్కొన్నారు. ప్రేమ, ఐకమత్యంతో కూడిన పాలన అందించగలిగిన యూపీఏకు ఈ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు పట్టం కట్టాలని రాహుల్ పిలుపునిచ్చారు.

## పనిచేస్తున్న బ్యాంకుకే కన్నం..

దర్యాప్తు చేశారు. మురళి చీటింగ్ గుట్టు రట్టు చేశారు. అతణ్ని అదుపులోకి తీసుకున్నారు.

***పనిచేస్తున్న బ్యాంకుకే కన్నం.. రూ. 58 లక్షలు స్వాహా***

2014 నవంబర్ నుంచి సదరు బ్యాంకు శాఖలో మురళి పనిచేస్తున్నాడు. బ్యాంకు ఉన్నతాధికారులకు తెలియకుండా తన సొంత అవసరాల కోసం పెద్ద మొత్తంలో నగదు తరలించాడు. రాధాకిషన్ రావు నేతృత్వంలోని టాస్క్‌ఫోర్స్ బృందం మురళిని అరెస్టు చేసింది.

## వేల కోట్లున్న ప్రతీ ఒక్కరూ సీఎం కాలేరు

ఏ ఆలోచనతో ఉన్నారనే అంశంపై స్పష్టత వచ్చే అవకాశమున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఎన్నికలకు తక్కువ సమయం మాత్రమే మిగిలి ఉండటంతో పోటీ చేయాల్సి వస్తే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ముమ్మరంగా జరగాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు.

## నేటి నుంచే కనకదుర్గమ్మ సన్నిధిలో దసరా ఉత్సవాలు

దుర్గమ్మను అలంకరించనున్నారు. ప్రతియేటా మూడు లక్షల మంది భక్తులు మూలానక్షత్రంలో అమ్మవారిని దర్శించుకుంటారు . ఈ ఉత్సవాల్లో భక్తులు ఇచ్చిన ఆభరణాలతో నిత్యం అమ్మవారికి అలంకారాలు చేయనున్నట్లు తెలిపారు. రూ.8.30 కోట్లతో అమ్మవారి ఉత్సవాలు జరిపేందుకు ఏర్పాట్లు చేశారు. 5 వేల మంది పోలీస్ సిబ్బందితో భద్రతను కల్పించారు. ఉత్సవాల తొలి రోజు కాణిపాకం వినాయక ఆలయం నుంచి అమ్మ వారికి పట్టువస్త్రాలు రానున్నాయి. ఈనెల 18తో ఉత్సవాల ముగుస్తాయని దుర్గ గుడి ఈవో వి. కోటేశ్వరమ్మ తెలిపారు.

## తితిదే పాలక మండలి కీలక నిర్ణయాలు

వేయకూడదని, మూడేళ్లు దాటి తిరుమలలో పనిచేస్తున్నవారిని తిరుపతికి బదిలీ చేయాలని నిర్ణయించారు. తితిదే ఉద్యోగులు ఆగస్టు మాసంలో కొన్ని సమస్యలు పరిష్కరించాలని తితిదే పాలకమండలికి సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ నేపథ్యంలో అప్పట్లోనే తితిదే ఛైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్, ఈవో అనిల్ సింఘాల్ ఉద్యోగులతో చర్చించారు. దీంతో వారి సమస్యలన్నీ చర్చిస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం జరిగిన బోర్డు సమావేశంలో కార్మికులకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

తితిదే పాలకమండలి నిర్ణయాలివే..

తిరుమలలోని వసతి గృహాల ఆధునీకరణ, ఇతర మౌలిక సౌకర్యాల కల్పనకు తితిదే బోర్డు ఎఫ్ఎంఎస్ సబ్ కమిటీ చేసిన సిఫార్సులను ఆమోదించింది. ఇందుకు రూ.112 కోట్లు ఖర్చు కానుంది.

తితిదేలోని రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వృత్తిపరంగా ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ఒక కమిటీ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.

తితిదే విద్యా సంస్థల్లోని బోధనా సిబ్బందికి పదవీ విరమణ లేదా మరణించిన సందర్భాలలో ఆర్జిత సెలవు మరియు అర్ధ వేతన సెలవు, నగదు మార్పిడికి సంబంధించి జీవో నం. 90 అమలుచేసేందుకు నిర్ణయం. తితిదే ఆధ్వర్యంలోని జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ఆదరణ ఎక్కువగా ఉన్న గ్రూపులలో సీట్ల సంఖ్యను పెంచేందుకు, ఆదరణ తక్కువగా ఉన్న గ్రూపులలో సీట్ల సంఖ్యను తగ్గించేందుకు ఆమోదం. తితిదే సిబ్బంది విజ్ఞప్తి మేరకు వారికి పరకామణి డిప్యూటేషన్ విధులను రద్దు చేసేందుకు ఆమోదం. ఫారిన్ సర్వీసు నుండి తితిదేకి వచ్చిన ఉద్యోగులను 3 సంవత్సరాల కాలపరిమితి అయిన తరువాత మాతృ సంస్థకు బదిలీ చేయాలని నిర్ణయం. ఒకసారి వచ్చిన వారిని రెండోసారి విధుల్లోకి తీసుకోరాదని నిర్ణయం. ఒకేచోట మూడు సంవత్సరాలు విధులు నిర్వహించిన తితిదే ఉద్యోగులను మరో విభాగానికి బదిలీ చేయాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం నవంబరు 1 నుంచి అమల్లోకి వస్తుంది.

అలిపిరి వద్ద భక్తుల సౌకర్యార్థం మొదటి దశలో రూ.120 కోట్లతో దాదాపు 500 గదులతో వసతి సముదాయం నిర్మించేందుకు ఆమోదం. ఈ సమావేశంలో తితిదే ఛైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, రాష్ట్ర దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ మన్‌మోహన్ సింగ్, కమిషనర్ డా. ఎం.పద్మ, ధర్మకర్తల మండలి సభ్యులు సుధా నారాయణమూర్తి, రాయపాటి సాంబశివరావు, బోండా ఉమామహేశ్వరరావు, ఇ.పెద్దిరెడ్డి, రుద్రరాజు పద్మరాజు, మేడా రామకృష్ణారెడ్డి, చల్లా రామచంద్రారెడ్డి, బీకే పార్థసారథి, జీఎస్ఎస్.శివాజి, సండ్ర వెంకటవీరయ్య, డొక్కా జగన్నాథం, ప్రత్యేక ఆహ్వానితులుగా కె.రాఘవేంద్రరావు, ఎన్.శ్రీకృష్ణ, తిరుమల జేఈవో కె.ఎస్.శ్రీనివాసరాజు, తిరుపతి జేఈవో పోల భాస్కర్ పాల్గొన్నారు.

## విశాఖలో ముగ్గురికి స్వైన్‌ఫ్లూ

వారికి స్వైన్‌ఫ్లూ ఉన్నట్లు వెల్లడైంది. ముగ్గురికి అయిదారు రోజులుగా జ్వరం ఉందని, ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు వైద్య వర్గాలు తెలిపాయి. జ్వరం తీవ్రత కూడా తగ్గుముఖం పట్టిందని వివరించారు.

# 17న జర్నలిస్టుల దసరా సంబరాలు



విశాఖపట్నం : నిరంతరం మానసిక ఒత్తిడికి లోనయ్యే జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఆటవిడుపును కలిగించేందుకు గాను ఈ నెల 17వ తేదీన సూర్యాబాగ్‌లోని వైశాఖి జల ఉద్యానవనంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్‌ల ఫెడరేషన్, మహా విశాఖ నగర శాఖ దసరా సంబరాలను నిర్వహిస్నుట్టు ఏ.పి.డబ్ల్యూజె.ఎఫ్. రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగర శాఖ అధ్యక్షుడు పి. నారాయణ్ తెలియజేశారు.

మంగళవారం ఉదయం సీతమ్మధార నార్ల వెంకటేశ్వర భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఆ రోజు ఉదయం 9 గంటలకు ఈ వేడుకలు మొదలవుతాయని సాంస్కృతిక కార్యక్రమాలు, లక్కీడిప్, ప్రధాన ఆకర్షణ కానుందనని చెప్పారు. జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు ఈ దసరా సంబరాల్లో పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.విశాఖపట్నంతో పాటు మధురవాడ, భీమిలి, పద్మనాభం, గోపాలపట్నం సింహాచలం, పెందుర్తి, గాజువాక, పరవాడ ప్రాంతాల నుంచి జర్నలిస్టులు ఈ సంబరాల్లో పాల్గొననున్నట్టు తెలియజేశారు. ఈ సమావేశంలో ఏ.పి.డబ్ల్యూ.జె.ఎఫ్. కార్యదర్శి అనురాధ, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. రవికుమార్, కోశాధికారి ఎ. సాంబశివరావుతో పాటు ఎ.పి. బ్రాడ్‌కాస్టింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఇరోతి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాధరావు సేవలు మరువలేనివి

## టిడిపి జిల్లా అధికార ప్రతినిధి చక్రవర్తి



విశాఖ సిటీః జివిఎంసి 28వ వార్డు పరిధిలో ఉన్న తెలుగు దేశం పార్టీ యువ కార్యకర్త బుద్ధ జగన్నాథరావు ఎనిమిదవ వర్ధంతిని పురస్కరించుకొని ప్రేమ సమాజంలో ఉన్న వృద్ధులకు ,అక్కడ ఉన్న అనాధలకు ,లెప్రసీ పేషెంట్లకు అన్నదానం చేయడమైనది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి విల్లూరి డాక్టర్ చక్రవర్తి విచ్చేసి ఆయన మాట్లాడుతూ బుద్ధ జగన్నాథరావు ఆత్మకి శాంతి చేకూరాలని ,అక్కడ వారితో ప్రార్థనలు చేయించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ వార్డులో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయడానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు .ప్రతి ఏడాది వారి కుటుంబం ఆయన పేరు మీద ఏదో ఒక స్వచ్ఛంద కార్యక్రమం చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ రావు తండ్రి బి కాళిదాసు, సోదరీమణులు శ్యామల ,సంధ్య ,విల్లూరి తిరుమల దేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటింటి నుండి చెత్తను సేకరించండి

- ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా చూడండి
- డంపర్‌బిన్లు , కంపేక్టర్ బిన్లను ఎప్పటికప్పుడు ఖాళీ చేయండి
- సమ్మె కారణంగా ప్రజలు పారిశుధ్యానికి సహకరించాలి
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: జివియంసి పరిధిలో గత ఐదు రోజులుగా పారిశుధ్య కార్మికులు సమ్మె చేస్తున్నందున ప్రజలు చెత్తను ఎక్కడికక్కడ పారవేయకుండా డంపర్‌బిన్లలో వేయాలని జివిఎంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. పదవ వార్డు కె.ఆర్.ఎమ్ కాలనీ ఎమ్.ఎస్.ఎఫ్-2 వద్ద వాహనాలు క్షేత్ర స్థాయిలో చెత్త సేకరణను మంగళవారం ఆయన పర్యవేక్షించారు.

వీలైనంత వరకు పారిశుధ్య కార్మికులు విధులను నిర్వర్తించాలని కోరారు. సమ్మెలో లేని కార్మికులు డ్రైవర్లు పారిశుధ్యానికి సహకరించాలని పేర్కొన్నారు.

రెండవ జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఇ.ఇ వెంకటి, డి.ఇ శ్రీనివాస్, కాంట్రాక్టర్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలకు ఘన నివాళి



నర్సీపట్నంః నర్సీపట్నం శాంతినగర్‌లో మంగళవారం దళిత గిరిజన సంఘాల ఆద్వర్యంలో ఇటీవల మావోయిస్టుల చేతుల్లో బలైన అరకు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమలకు ఘన నివాళ్లు అర్పించారు. ఈ సమావేశంలో సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిటీ మెంబరు దొండా చిన అప్పారావు మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధిని కోరుకుంటున్న మావోయిస్టులు, గిరిజన రాజకీయ నాయకులను చంపడం తగదన్నారు. మరొక విధంగా నాయకులను హెచ్చరించి సరైన మార్గంలోకి మార్చగలిగితే మంచి పరిణామంగా ఉండేదని, ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా ఆలోచించి నిర్ణయం తీసుకొంటే బాగుండేదన్నారు.

రెల్లి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు యర్రంశెట్టి పాపారావు మాట్లాడుతూ గిరిజన ఎమ్మెల్యేలను అంతమొందించడం మావోయిస్టులకు మంచి పద్దతి కాదని, వారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని రాజకీయ నాయకులకు ఒక అవకాశం ఇవ్వకుండా హత్య చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో వై.సింహాచలం, ఎస్.ధనార్జన, బి.పోతురాజు, అంగధరావు, మధు, గిరిశాస్త్రి, కొండలరావు, పట్టాలు తదితర దళిత, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# 12న ఆదరణ లబ్ధిదారులు

## మున్సిపల్ కార్యాలయానికి హాజరు కావాలి

నర్సీపట్నంః ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆదరణ పథకంలో వెనుకబడిన తరగతులకు చెందిన వృత్తి పనివారాలకు ఆదరణ చేతి పనిముట్లు పంపిణీకి ఆన్‌లైన్‌లో చేసుకున్న లబ్ధిదారులకు ఈ నెల 12న ఉదయం 10 గంటలకు నర్సీపట్నం మున్సిపల్ కార్యాలయంకు ఆదరణ లబ్ధిదారులు స్వయంగా వారికి చెందిన మొబైల్ ఫోనులతో హాజరు కావాలని మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర కోరారు. ఆన్‌లైన్‌లో పనిముట్లు ఎంపిక చేసుకోవాలని తెలిపారు. సుమారు 500 మంది లబ్ధిదారులు ఆన్‌లైన్‌లో పనిముట్లు ఎంపిక చేసుకోవాలన్నారు. దీని కోసం మున్సిపల్ కార్యాలయంలో ఆన్‌లైన్ కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పనిముట్ల ఎంపిక ఉచితంగా పురపాలక సంఘం కార్యాలయంలో ఆన్‌లైన్ చేసుకొనే అవకాశం సద్వినియోగం చేసుకొని, వారికి కావలసిన ఆదరణ పనిముట్ల ఎంపిక ఉచితంగా కార్యాలయంలో ఆన్‌లైన్ చేసుకొనే అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. లబ్ధిదారులు చెల్లించాల్సిన 10శాతంవాటా కూడా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఎక్జిక్యూటివ్ డైరెక్టర్, డిస్ట్రిక్ట్ బిసి సర్వీసు కోపరటివ్ సొసైటీ లిమిటెడ్, విశాఖపట్నం వారి పేరున తీసి మెప్మా కార్యాలయ సిబ్బందికి అందించాలన్నారు. ఆన్‌లైన్‌లో పనిముట్లు ఎంపిక చేసుకొని 10శాతం లబ్ధిదారుని వాటా చెల్లించిన లబ్ధిదారులకు త్వరలో ఆదరణ పనిముట్లు ప్రభుత్వ అందజేయడం జరుగుతుందన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

## యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు



యలమంచిలి రూరల్ః అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే గ్రామదర్శిని లక్ష్యమని యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు.

మంగళవారం గ్రామదర్శినిలో భాగంగా వదనర్సాపురం, కొత్తపట్నం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ప్రజల వద్దకు వెళ్లి వారి యొక్క సమస్యలను విన్నారు.

కావల్సిన అవసరాలను గుర్తించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల వద్దకు వచ్చి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కారం చూపడం కోసమే ఈ గ్రామదర్శి కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు

రోలుగుంటః ఇటీవల చోడవరంలో నిర్వహించిన సిఎం కప్ వాలీబాల్ అండర్17 కేటగిరిలో రోలుగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు తమ సత్తా చాటారు.

ఇక్కడి హైస్కూల్‌కి చెందిన మారిశెట్టి నాగమాధవి, కోల బాలసుగుణ, బంటు పుష్ప, మారిశెట్టి దుర్గాభవానీ విజేతలుగా నిలిచి సిఎం కప్ పోటీల్లో తమ ప్రతిభ నిరూపించుకున్నారు. విజేతలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్పారావుతో పాటు ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

# 50 ఏళ్లు నిండిన గిరిజనులకూ పింఛన్

కొయ్యూరుః ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పాడేరులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గిరిజనులకు ఇచ్చిన హామీ మేరకు 50 ఏళ్లకే పెన్షన్ మంజూరు చేసేందుకు రంగం సిద్ధమవుతుంది. మన్యంలో 50 ఏళ్లు నిండిన ప్రతీ గిరిజనుడికి పింఛన్ మంజూరుకు అర్హులను గుర్తించాలని డిఆర్‌డిఎ అధికారులు ఎంపిడిఒలకు ఆదేశాలు జారీ చేశారు. పాడేరు ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అభ్యర్థన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గిరిజనులకు ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఎంపిడిఒలకు ఆదేశాలు అందటంతో పంచాయతీ కార్యదర్శులు అర్హులను గుర్తించే కార్యక్రమం ప్రారంభమైంది.

# జీడి మామిడి రైతులకు పరికరాలు పంపిణీ

రావికమతంః రాష్ట్ర ఉద్యానవనశాఖ ద్వారా మండలంలోని జెపి.అగ్రహారం జీడిమామిడి రైతులకు రాయితీపై కోత పరికరాలు మంజూరయ్యాయి.

వీటిని రైతులకు అందజేశారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పథకంలో భాగంగా గతంలో ఎకరా సాగు చేయడానికి రూ.1200 చొప్పున అందుకున్న చిన్న, సన్నకారు రైతులు 65 మందికి ఈ కోత పరికరాలను అందజేశారు. వీటిని మాజీ సర్పంచ్ రొంగల సత్యవతి, టిడిపి నాయకులు రొంగల రమణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన క్షేత్ర స్థాయి అధికారులు రామస్వామి తదితరులు ఉన్నారు.

# ఘనంగా నల్లగొండమ్మ తల్లి పండుగ

నాతవరంః నాతవరం మండలంలోని తాండ తీర ప్రాంతాల ఆరాధ్యదైవమైన నల్లగొండ్మ తల్లి పండుగను భక్తులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.

ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. పండుగ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. పండుగ సందర్భంగా ఆలయం వద్ద భక్తులతో కిక్కిరిసిపోయింది.

# ఘనంగా కాంతా కృష్ణమాచార్యులు జయంతి ఉత్సవం



సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో అప్పన్న వాగ్గేయ కారుడు కాంతా కృష్ణమాచార్యులు జయంతి ఘనంగా నిర్వహించారు.బేడా మండపంలో గల కాంతా కృష్ణమాచార్యులు విగ్రహంవద్ద ప్రత్యేక పూజలు జరిపారు వరాహ పురాణంలో కృష్ణమాచార్యుల కీర్తనలకు సాక్షాత్తు స్వామి నర్తించారని కృష్ణమాచార్య కీర్తనలకు అంతటి ప్రాముఖ్యత కలదని కనుక ఆయన రచనలను విశ్వవ్యాప్తం చేయవల్సిన ఆవశ్యకత ఎంతైన కలదని సింహాచలంలో ఆయనజన్మించడం మన అదృష్టమని ఆలయ స్థానాచార్యులు టీపీ రాజగోపాలాచార్యులు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదంలు అందజేశారు

ఈ కార్యక్రమంలో అర్చకస్వాములు ఆలయ ఏ ఈ ఓ ఆర్ వి ఎస్ ప్రసాద్ పి ఆర్ ఓ జై ముని ఇతరులు పాల్గొన్నారు.

# మిగులు భోజనం అనాధలకు పంపిణీ

భీమునిపట్నం : సహాయం చేయడానికి రాత్రి, పగలు తేడా లేదు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని వుయ్ కేర్ యు సంస్థ ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చిట్టివలస హైస్కూల్ ఉపాధ్యాయులు మరుపెళ్ళ శ్రీనివాసరావు కుమార్తె భార్గవి ఫంక్షన్ లో వెయ్య మందికి మిగులు భోజనంను కరుణ నిలయం, ప్రేమ నిలయం, రైన్ బో నిలయం బంగ్లామెట్ట, శ్రీ నగర్ పేదవారికి చేర్చినట్లు తెలిపారు.

# నేటి నుంచి శతకం పట్టు దుర్గ ఉత్సవాలు ప్రారంభం

## నవ దుర్గలను విరాళంగా అందజేసిన ఛైర్మన్

అనకాపల్లి : ఈనెల 10 నుండి 19 వరకు అనకాపల్లి గవరపాలెం శతకం పట్టు వద్ద ఉన్న, కనకదుర్గ అమ్మవారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అవుతున్నాయని, ఈ ఉత్సవాలను జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ చైర్మన్ దాడి జయవీర్ తెలిపారు. స్థానిక భీశెట్టి అప్పారావు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 10వ తేదీ ఉదయం వినాయక పూజా, కలశ ప్రతిష్టాపనతో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ దాడి జయవీర్ ఆర్థిక సహాయంతో నవదుర్గలను విరాళంగా అందజేసారు. ఎమ్మెల్యే ఆర్థిక సహాయంతో ప్రతీ రోజు 1500 మంది భవానీ మాలాదారణ చేసిన భక్తులు అన్నసమారాధన నిర్వహించడం జరుగుతుందన్నారు. కుంకుమ పూజలు హెూమాలు నిర్వహిస్తామని చెప్పారు. 10 వ తేదీ నుండి 19 వ తేదీ వరకు ప్రతీ రోజు సాయంత్రం ఐదు గంటల నుండి రథయాత్ర రాత్రి 9 గంటల వరకు కొనసాగుతుందని చెప్పారు. అలాగే 16 వ తేదీన విల్లూరి లక్ష్మణరావు జ్ఞాపకార్థం వాళ్ల కుటుంబ సభ్యులు అనాథ శరణాలయాలకు బట్టలు, పుస్తకాలు, బియ్యం కందిపప్పు ఆయిల్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం భాగవతుల శిరీష సమర్పణలో భరతనాట్యం జానపద నృత్యం ఆలయం వద్ద, నిర్వహిస్తామని, పేర్కొన్నారు. 17 వ తేదీన దుర్గాష్టమి సందర్భంగా ఆరువేల మంది ముత్తైదువులకు వాయనం (పసుపు, కుంకుమ, గాజుల) జాకెట్ ముక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని కాండ్రేగుల నాయుడు ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్నామని అన్నారు. 19 వ తేదీన సాయంత్రం తిరుగు రథోత్సవ జాతర నిర్వహిస్తామన్నారు.

చిననాల్గు రోడ్ల నుండి ఫిష్‌మార్కెట్ రింగ్‌రోడ్డో, సత్యనారాయణ థియేటర్ షణ్ముఖ స్వీట్ సెంటర్ ఆంధ్రబ్యాంకు పార్క్ మీదుగా సంతబయల రామాలయం గుడివరకు ఈ రథోత్సవ జాతర జరుగుతుందని చెప్పారు. భారీ నేల వేషాలు గారడీ, కొమ్ముల డ్యాన్స్, కోబ్రాడ్యాన్స్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు అదే రోజు సాయంత్రం నుండి జరుగుతాయని చెప్పారు.

# జిల్లాలో అమలు జరుగుతున్న అభివృద్ధి పథకాలను

## నిర్దేశించిన లక్ష్యాల మేరకు పూర్తి చేయాలి : జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ లాలం భవాని



విశాఖపట్నం: జిల్లాలో అమలు జరుగుతున్న అభివృద్ధి పథకాలను నిర్ధేశించిన లక్ష్యాల మేరకు పూర్తి చేయాల్సిందిగా జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ లాలం భవాని అధికారులను ఆదేశించారు. మంగళవారం 1 నుండి 7 స్థాయి సంఘ సమావేశాలకు ఛైర్‌పర్సన్ అధ్యక్షతన నిర్వహించారు. గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యసేవలు, పనులస్థాయి కమిటీలలో భాగంగా రవాణా, పంచాయితీరాజ్, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, డ్వామా, విద్యుత్తు, జిల్లా ప్రణాళిక, బడ్జెట్, పన్నులు, ఆర్థిక విషయాలు తదితరాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, వాటిని సక్రమంగా ప్రజలు వినియోగించుకునే విధంగా పనిచేయాలన్నారు.

కార్యక్రమంలో ముందుగా ఇటీవల దివంగతులైన ఎమ్మెల్సీ ఎంవివిఎస్. మూర్తి, అరకు శాసనసభ్యులు కిడారి సర్వేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు శివేరి సోముల ఆత్మశాంతికై సంతాపసూచకంగా సభ్యులు రెండు నిముషాలు మౌనం పాటించారు.

గ్రామీణాభివృద్ధికి సంబంధించి ఎపిడి మాట్లాడుతూ ఇటీవల ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి యువనేస్తం పథకంలో నిరుద్యోగులభృతి కింద 51,959 మంది అర్హులుగా గుర్తించబడ్డారని, ఇప్పటికి 18,787 మందికి వెయ్యి రూపాయల చొప్పన బ్యాంకులో ఆన్‌లైన్‌లో వేయడం జరిగిందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్ధేశించిన లక్ష్యాల కంటే అధికంగా సాధించినట్లు ప్రాజెక్టు డైరక్టర్ తెలిపారు.

గృహ నిర్మాణ సంస్థకు సంబంధించి గ్రామీణ ఎన్‌టిఆర్ గృహాలు 12950 మంజూరు కాగా వాటిలో 10955 పూర్తయ్యేయని, మిగిలినవి వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు.

విద్యాశాఖ డిఇఓ మాట్లాడుతూ 178 పాఠశాలలో వర్చువల్ తరగతి గదులు మంజూరయ్యాయని, 371 పాఠశాలలో డిజిటల్ తరగతులను నిర్వహించడానికి కావలసిన వసతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి మాట్లాడుతూ వాతావరణ మార్పుల్లో భాగంగా ఇటీవల కాలంలో జిల్లాలో డెంగ్యూ జ్వరాలు అధిక మొత్తంలో నమోదయ్యాయని ప్రస్తుతం తగ్గుముఖం పట్టాయన్నారు.

పంచాయితీరాజ్ ఎస్ఇ మాట్లాడుతూ పిఎంజిఎస్‌వై పథకం కింద సిసి రోడ్లను నిర్మించడం జరుగుచున్నదన్నారు.

ఈ స్థాయి సంఘ సమావేశాలకు శాసనసభ్యులు బండారు సత్యన్నారాయణమూర్తి, జెడ్‌పిటిసిలు, జెడ్‌పి సిఇవో రమణమూర్తి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**Legal Notice**

NATIONAL COMPANY LAW TRIBUNAL BENCH AT HYDERABAD, CA No. 628/252/HDB/2018 IN THE MATTER OF SECTION 252 OF THE COMPANIES ACT, 2013

IN THE MATTER OF SECTION 252 OF THE COMPANIES ACT, 2013 RULE 87A OF NATIONAL COMPANY LAW TRIBUNAL RULES, 2016, AS AMENDED BY THE NATIONAL COMPANY LAW TRIBUNAL (AMENDMENT) RULES, 2017

AND

IN THE MATTER OF OPEL IT CONSULTANCY SERVICES PRIVATE LIMITED

AND

IN THE MATTER OF THE NAME OF THE COMPANY M/S. OPEL IT CONSULTANCY SERVICES PRIVATE LIMITED IN THE REGISTER MAINTAINED BY THE OFFICE OF THE REGISTRAR OF COMPANIES

Notice is hereby given that a company application under section 252 of the Companies Act, 2013, was filed by Mr. Dasaradhi Lagisetti, Director and Shareholder of M/s. OPEL IT Consultancy Services Private Limited before the Hon'ble National Company Law Tribunal bench at Hyderabad for restoration of the name of the company in the Register maintained by the Registrar of Companies. The said Company Application was admitted by the Hon'ble Tribunal on 11th June, 2018 and as per the final order dated 05th July, 2018 of the Hon'ble Tribunal, the name of the Company (i.e., M/s. OPEL IT Consultancy Services Private Limited) was restored to the Register maintained by the Registrar of Companies.

02.08.2018
Hyderabad

Sd/-
Dasaradhi Lagisetti
Director

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# 3వవార్డులో నవరత్నాలు కార్యక్రమం



విశాఖపట్నం: 3వవార్డు పరిధిలో గల సంజయ్‌గాంధీ కాలనీ వద్ద మంగళవారం తూర్పు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త శ్రీనివాస్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నవరత్నాలు కార్యక్రమం ఉదయం 7 గంటల నుంచి 10గంటల వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో గడపగడపకు వెళ్ళి నవరత్నాలు ద్వారా ప్రజలకు చేకూరే లబ్ధి గురించి వివరించారు. ప్రతి కుటుంబానికి సంవత్సరానికి లక్ష నుంచి 5లక్షలు వచ్చే విధంగా జగన్మోహన్‌రెడ్డి రూపొందించిన మహత్తర కార్యక్రమమని ప్రజలకు తెలియజేశారు. ప్రజలు కొండపై ప్రాంతాలలో మెట్లు లేక, నీటి కొళాయిలు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూసి చలించిపోయారు. ఇప్పటివరకు స్థానిక ఎమ్మెల్యే ఎప్పుడు రాలేదని వాపోయారు. కార్యక్రమంలో తన వంతు సహకారం ఉంటుందని, త్వరలో ప్రజల సమస్యలు పరిష్కరించుటకు తనకు ఒక అవకాశం ఎమ్మెల్యేగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పతివాడ కనకరాజు, సురేష్ కమల్, ట్రేడ్ యూనియన్ నాగేశ్వరరావు, ధూళి రఘు, బసవయ్య, పిట్టా రెడ్డి, వినోద్, రాజ్‌కుమార్, శ్రీను, సిటీ నాయకులు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పీతల మహేష్, ప్రసార కమిటీ అజయ్ ఆలీ, స్టేట్ యూత్ కార్యదర్శి నల్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# కా.వై.విజయ్ కుమార్ శతజయంతి వేడుకలు

భీమునిపట్నం : తగరపువలస పుట్ బాల్ గ్రౌండ్లో కళ్యాణ మండపంలో ప్రముఖ మార్క్సిష్టు మేధావి కార్మిక ఉద్యమనేత వై. విజయ్ కుమార్ శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎఐటియుసి జాతీయ ఉపాధ్యక్షులు వి.వి రామారావు మాట్లాడుతూ విజయ్ కుమార్ ఆనాటి జ్యూట్ కార్మికునికి ఆరు అణాల జీతం నుంచి జ్యూట్ మిల్ అక్రమలాకౌట్ వరకు తన వంతు విరామం లేని కృషి చేసినట్లు తెలిపారు. ఎఐటియుసి అధ్యక్షులు అల్లు బాబూరావు మాట్లాడుతూ విజయ్ కుమార్ చనిపోయి వందేళ్ళు అయినను కార్మికుల గుండెల్లో నిలిచి పోయారని చెప్పారు.ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు గాను, కార్మికులకు జీతాలు పెంచి డి.ఎ లు సాధించి కార్మికులలో రాజకీయ పోరాట చైతన్యం కలిగించినట్లు చెప్పారు. అధ్యక్షులు అల్లు బాబూరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఉపాధ్యక్షులు పడాల రమణ, ప్రధాన కార్యదర్శి కొండపు ఈశ్వర్రావు, నాయకులు టి.గున్నారావు, సంగపు రాము ,చిల్ల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# పైడిమాంబ జాతరకు చురుగ్గా ఏర్పాట్లు

## మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్

విజయనగరం : పైడిమాంబ జాతరకు పురపాలక సంఘం తరపున చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్ అన్నారు. మంగళవారం స్థానిక శివాలయం వీధిలో కాలువల నిర్మాణ పనులను మున్సిపల్ ఇంజనీర్ మత్స్యరాజుతో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల10వ తేదీన సిరిమానును హుక్కుంపేటకు తరలించే క్రమంలో ఇబ్బందులు తలెత్తకుండా కాలువ నిర్మాణ పనులను, రోడ్డు మరమ్మతు పనులను చేపడుతున్నామన్నారు. అలాగే అమ్మవారి పండగనాటికి సిరిమాను తిరిగే ప్రాంతంలో రోడ్డుపనులు, కాలువ నిర్మాణ పనులను పూర్తిచేస్తామన్నారు. అలాగే అమ్మవారి జాతరకు వచ్చే భక్తులకు పురపాలక సంఘం తరపున పూర్తిస్థాయిలో సదుపాయాలను కల్పిస్తామన్నారు. భక్తులకు త్రాగునీరు, మజ్జిగను పంపిణీ చేస్తామన్నారు. అలాగే అన్ని ముఖ్యమైన కూడళ్లలో తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే పండగ సందర్భంగా ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసి పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చర్యలు తీసు కుంటామన్నారు.


# గుట్కా నిల్వలు పట్టివేత



భీమునిపట్నం : భీమిలి మండలం లోని తాటితూరు గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన నిషేధిత గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు సి.ఐ.బాల సూర్యారావు తెలిపారు. తాటితూరు లో కనకాల వారి కల్లాలలో ఉన్న రేకుల షెడ్ లో అక్రమంగా నిల్వలు ఉన్నాయని సమాచారం అందడంతో తనిఖీ కి ఎస్.ఐ శ్రీను, సిబ్బంది తో వెళ్ళినట్లు చెప్పారు. సుమారు 5లక్షల విలువ చేసే సరుకు ఉండడంతో వాటిని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా సి.ఐ.బాలసూర్యా రావు మాట్లాడుతూ తగరపువలస కు చెందిన వ్యక్తి ఒడిశా నుంచి గుట్కాను తెచ్చి ఈ షెడ్ లోనిల్వ ఉంచినట్లు చెప్పారు. ఆ వ్యక్తితో పాటు కాపలాదారుపైన, ఇంటి యజమాని పైనా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# 11న సబ్బవరంలో బాలాజీ విలేజ్ సినిమాహాల్ ప్రారంభం




సబ్బవరం నూతనంగా నిర్మించిన సినిమాహాల్

సబ్బవరం: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన దుర్గమాంబ కోపరేటివ్ బ్యాంక్ దరి బాలాజీ విలేజ్ సినిమా హాల్ 11వతేది గురువారం 8.10 ని॥లకు ఘనంగా ప్రారంభోత్సవం జరుగును. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనువాసరావు, మరియు పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి విచ్చేసి ప్రారంభోత్సవం చేస్తారని ఎస్‌టిబిఎల్ సినిమా జనరల్ మేనేజర్ పి.కిరణ్ విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం మహా నగరంలో ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో శరవేగంగా దూసుకుపోతున్న ఎస్‌టిబిఎల్ సినీ వరల్డ్ వారు ఇప్పుడు ప్రతిష్టాత్మకంగా ఎస్‌టిబిఎల్స్ బాలాజీ విలేజ్ సినిమా థియేటర్‌లో అరవింద సమేత చిత్రాన్ని ప్రదర్శిస్తామని తెలిపారు. గతంలో విశాఖ జిల్లాలో 5 సీన్‌లు వున్నాయి. నేడు సబ్బవరం 6,7 సీన్‌లు ప్రారంభిస్తామని, ఇంకా రెండు సీన్‌లు ప్రారంభిస్తామని, దీంతో తొమ్మిది సీన్‌లు అవుతాయని తెలిపారు. సబ్బవరంలో రెండు థియేటర్లను, 315 మరియు 276 సీటింగ్ కెపాసిటీ అత్యాధునిక డిఎల్‌బి స్పోర్ట్స్ సిస్టమ్ మరియు 2కె ప్రాజెక్టర్ ఎయిర్ కండీషన్ సౌకర్యంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్మించ బడిందని అన్నారు. ఇందులో పిల్లలకు గేమ్‌జోన్ నిర్మించ బడిందని, గ్రామీణ ప్రాంత ప్రజలకు వినోదాన్ని అందించాలనే సదుద్దేశ్యంతో ఎస్‌టిబిఎల్ అధినేత గుత్తికొండ వీరభద్రరావు ఈ థియేటర్ నిర్మించాలని ఆయన తెలిపారు. సబ్బవరంలో సుమారు 15 ఏళ్లుగా సినిమా హాల్ కరువైందని ఈ ప్రాంత ప్రజలు అంటున్నారు.

ఈ సినిమా థియేటర్లు నిర్మించడం వల్ల అందరికి అందుబాటులో వుంటుందని ఇక్కడ ప్రజలు అంటున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షుడు బొండా సత్యారావు, పిఎసిఎస్ సెక్రటరీ గొంప రమణ తదితరులు పాల్గొన్నారు.

## సింహగిరిపై నేటినుండి

# శరన్నవరాత్రి మహోత్సవములు



సింహాచలం : శ్రీ వరహాలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శరన్నవరాత్రి (దసరా) ఉత్సవాలు నేటినుండి ప్రారంభం కానున్నాయి నేటి నుండి 19 వ తారీఖువరకు ఘనంగా జరగ నున్నాయి ఉత్సవాల్లో భాగంగా ప్రతీరోజు విశేష పూజలు విశేష ఉత్సవములు జరగనున్నాయి 10 వ తేదీన శ్రీ రామాయణ నవరాత్రి పారాయణం 14 వ తేదీన వీరలక్ష్మీ ఆరాధన 15 వ తేదీన త్రీరాత్ర వ్రతం ఆయుధపూజ (మూలపూజలు )ప్రతీరోజు 18 వ తేదీ వరకు సాయంత్రం 5 గం లకు శ్రీ చతుర్భుజ తాయార్ల తిరువీధి ఉత్సవం 19 వ తేదీన దసరాసంధర్భంగా కొండ దిగువున పూలతోటలో జమ్మివేట ఉత్సవం అనంతరం తిరువీధి ఉత్సవం అత్యంత వైభవంగా జరుగును అని ఆలయ అధికారులు తెలిపారు.

# పెంచిన పారితోషకాలను తక్షణమే చెల్లించాలి

## ఆశావర్కర్స్ యూనియన్ డిమాండ్



విశాఖపట్నం: ఆశా వర్కర్లకు గౌరవ వేతనం, పెంచిన పారితోషికాలను తక్షణమే చెల్లించాలని ఏపీ ఆశావర్కర్స్ యూనియన్ (సిఐటీయూ) జిల్లా కార్యదర్శి కె.ఇందిర డిమాండ్ చేశారు.

డిఎంహెచ్‌ఓ కార్యాలయంలో మంగళవారం సీటూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు భారీ ధర్నా నిర్వహించి ప్లకార్డులతో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ పారితోషికాలపై వున్న సీలింగ్‌ను తొలగించి పెంచిన పారితోషికాల సర్క్యులర్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. గౌరవ వేతనం రూ.3వేలు చెల్లించాలని, పారితోషికాలపై వున్న సీలింగ్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. 27న జరిగిన ప్రజాదర్బార్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశావర్కర్లకు ఆశలు కల్పించారని, కానీ ఏవీ అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమోషన్స్‌కు సంబంధించిన గైడ్‌లైన్స్, అన్ని రకాల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వి.సత్యవతి, కె.వరలక్ష్మి, బి.రామలక్ష్మి, దాకారపు శ్రీనివాసరావు, దారవరలక్ష్మి, కె.ద్రాక్షాయిణి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్నబీమా పంపిణీ



భీమునిపట్నం : భీమిలి డివిజన్ 20వ వార్డు, బోయివీధిలో మృతి చెందిన గొరక ఎర్రరాజు కు చంద్రన్నభీమా పరిహారం రెండు లక్షల వర్తించగా ఆయన భార్య ఈశ్వరమ్మ కు భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు, బాండ్ ను అందజేసారు.ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ పేద బడుగు వర్గాల కోసం రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. చంద్రన్నభీమా, చంద్రన్న పెళ్ళికానుక, ఒంటరి మహిళలకు ఫించన్లు, మత్స్యకారులకు 50 ఏళ్ళకే ఫించన్లు, నిరుద్యోగభృతి,తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్, ఎన్టీఆర్ వైద్యసేవలు నిలిచిపోయారని అన్నారు.

జనన మరణాలు ప్రతీ ఇంట్లో ఉంటాయని కాని కుటుంబ యజమాని మరణిస్తే ఆఇంట్లో వారికి ఆసరాగా చంద్రన్నభీమా పథకం ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతీఒక్కరూ చంద్రన్న భీమా చెయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమామిత్ర పోతిన వెంకటలక్ష్మి నాయకులు కాసరపు నాగరాజు, పి.యోగి,,గిడుతూరి శ్రీనివాసరావు, గూడపు రాజు,రాజగిరి రమణ తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా సంఘాలను బలోపేతం చేస్తాం : ఎమ్మెల్యే పీలా



అనకాపల్లి : నియోజకవర్గంలో డ్వాక్రా సంఘాలను మహిళా స్వయంసహాయక సంఘాలను బలోపేతం చేస్తానని అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవిందసత్యనారాయణ అన్నారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన, మహిళా సంఘాల ఆర్పీలతో డ్వాక్రా గ్రూపుల హెడ్‌లతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మహిళలు అందరూ స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయ్యాలని, విజ్ఞప్తి చేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతీ డ్వాక్రా మహిళకు రుణమాఫీ చేసారని తెలిపారు. 21 కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలను అనకాపల్లిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2500 మందికి కుట్టు మిషన్లు అందజేయడమే కాక స్వయం ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. అందరికీ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని ఈసందర్భంగా ఎమ్మెల్యే విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కొణతాల రత్నకుమారి, పలక సత్యనారాయణ డ్వాక్రా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో గెలుపే లక్ష్యం : ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

విజయనగరం: లక్కవరపుకోట 2019లో జరిగే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలనీ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పిలుపనిచ్చారు.పార్టీ బూత్ కమిటీ కన్వీనర్లు ఎమ్మెల్యేకు స్థానిక నివాసంలో సెల్‌ఫోన్‌లు మంగళవారం పంపిణీ చేశారు.

ఈ సంధర్బంగా కార్యక్రమానికి హాజరైనవారి నుద్దేశించి ఆమెమాట్లాడారు.ప్రతీ బూత్‌లో తెలుగుదేశం పైచేయిగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సెల్‌ఫోనులు పంపిణీ చేపట్టారన్నారు. ముఖ్యమంత్రి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బత్‌కమిటీ కన్వీనర్లు పనిచేయాలని సూచించారు. పార్లమెంటు,అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపు తరువాత జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను, నాయకులను ముందుండి నడిపించి గెలుపొందించాలని సూచించారు.

గతంలో ఎన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి సహాయంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఇది ఎంతో తనకు సంతోషాన్నిచ్చిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్.కోట నియోజకవర్గానికి చెందిన వివిధ మండలాల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు అండగా జనసేన

భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గంభీమిలి మండలం తాటితూరు గ్రామంలో ప్రజలకు జనసేన అండగా ఉంటుందని జనసేన పార్టీ నాయకులు అలీవర్ రాయ్ అన్నారు. పాదయాత్ర లో భాగంగా సుమారు 314 ఇళ్లకు వెళ్ళి జనసేన పార్టీ గురించి తెలిపారు. చిన్న,పెద్ద,అనే తేడా లేకుండా ప్రతీ ఒక్కరి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జనసేన అధికారంలోకి వస్తే కష్టాలు తీరుతాయని చెప్పారు. ఆయా ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా జనసేన పార్టీ అధినేత పవన్ పై మంచి అభిప్రాయం ఉండాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మహిళలు తమ్మిన ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# 8వ రోజు పాదయాత్ర (జనబాట)



భీముని పట్టణము : భీమిలీ నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన 8వ రోజు పాదయాత్ర (జనబాట) భాగంగా మంగళవారం 600 తలుపులు తట్టి జనసేన ను పరిచయం చేసి ప్రజలకు ఇంకా చేరువగా చేసే దిశగా నియోజకవర్గ నాయకులు అలివర్ రాయి మాట్లాడుతూ ఇప్పటివరకు ఈ పాదయాత్ర 72 కిలోమీటర్లు నడచి సుమారు 300 మందికి జనసేన పార్టీ సభ్యత్వం మరియు 84 మంది క్రొత్త వోటర్లను నమోదు చేయించడం జరిగింది అని అనేక మంది మహిళలు వచ్చి తమ సమస్యలను తెలిపారని అన్నారు ఈ రోజు పాదయాత్ర మద్దిలపేట లో 109 ఇళ్లు, కృష్ణంరాజు పేట 126 ఇళ్లు, మజ్జివలస 347 మొత్తం 582 ఇళ్ల కు వెళ్లి వాళ్ల సమస్యలు అడిగి తెలుసుకున్నామని అన్నారు .ఇందులో శ్రీకాంత్, బాలు, గణేశ్, వెంకటేష్, చంటి మరియు స్థానిక జనసైన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నేటి నుంచి మహాకామేశ్వరి పీఠంలో శరన్నవరాత్రులు ప్రారంభం

విశాఖపట్నం: మహా కామేశ్వరి పీఠం ఆధ్వర్యంలో బుధవారం నుంచి 20వతేదీ వరకు పెందుర్తిలో నూతనంగా నిర్మించిన ఆశ్రమంలో శరన్నవరాత్రులు పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు పీఠాధిపతి యుద్ధనపూడి అయ్యన్నపంతులు అన్నారు. నగరంలోని ఓ ప్రముఖ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 11న బాలో పాశన బాలా అమ్మవారి అర్చన, 12న నాగశాంతి మహాయజ్ఞం, 13న పుష్పయాగం, లక్ష బిల్వార్చన, 14న సువాసిని అర్చన, 15న ఊంజల్ సేవ, 16న సహస్ర దీపాలంకరణ, 17న పార్వతీ పరమేశ్వరుల కల్యాణం, 18న పవిత్రోత్సవం, 19న విజయదశమి, శమీపూజ, అమ్మవారి చక్రస్నానం, పూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయన్నారు. 20న ముప్పిరాల నారాయణమూర్తి బృందంతో వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. నిత్యం కనకధారా మహాయజ్ఞం, కాలసర్పదోష నివారణ, నాగశాంతి మహాయజ్ఞం, చండీయాగం నిర్వహిస్తామని, స్వామి కల్యాణం అనంతరం పెద్దఎత్తున అన్న సమారాధన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి, ఉత్తర పీఠాధిపతి మహాశక్తి దేవి పాల్గొన్నారు.

# శ్రీక్షేత్రంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

విజయనగరం : సాథనిక అయ్యన్నపేట గంగానగర్‌లో నెలకొల్పిన శ్రీక్షేత్రం (భారతీయ తత్వదర్శన కేంద్రంలో ఈ నెల 10వ తేదీ నుండి 18వ తేదీ వరకు శరన్నవరాత్రి దసరా మహొత్సవాలను ఘనంగా ని ర్వ వి ా న స్తు న్నా వ ం ని నిర్వాహకులు డి.బాలాజి ,ఉమాదేవి దంపతులు తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సకల సంప దలు, భోగ భాగ్యాలు కలిగేందుకు 10వ తేదీ ఆదిలక్ష్మి అమ్మవారికి, పాడిపంటల, 11వ తేదీ శ్రీధైర్యలక్ష్మి, 13వ తేదీ సంతాన ప్రాప్తికి శ్రీధైర్యలక్ష్మికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

**ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది**

నేను ఈ దిగువ అడ్రసులో నివశిస్తూ యున్నాను. నేను మద్దిలపాలెం నుంచి ఇసుకతోటకు ఆటోలో ప్రయాణించు చుండగా, నా భర్త పేరు మీద అనగా, అప్పికొండ అప్పలనాయుడు S/o రామస్వామికి ఆంధ్రప్రదేశ్ పట్టణాభివృద్ధి మరియు గృహ నిర్మాణ సంస్థ విశాఖపట్నం ద్వారా మంజూరు అయిన ఇంటి పట్టా, ఎస్.నెం.9 తేదీ 5-8-2000 సర్వే నెం.30/3A ప్లాట్ నెం.10 ఒరిజినల్ పట్టా డాక్యుమెంట్ పోయినది. కావున సదరు ఒరిజినల్ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినట్లయితే ఈ దిగువ అడ్రస్‌లో అందజేసిన యెడల తగురీతిలో అభినందించబడునని తెలియజేయడమైనది.

అప్పికొండ ఆదమ్మ
W/o late ఎల్లయ్యానాయుడు
D.No.54-2-73/60
అంబేద్కర్ కాలనీ,
శివాలయం వెనుక, ఇసుకతోట,
విశాఖపట్నం.
సెల్ నెం: 95501 89417

**WANTED**
- Personal Assistant
- Cashier
- Photo grapher
- Cum Designer
- Office Assistant
- Marketing Executives

93942 93547

**DMK ITI (p)**
TRADES: Electrician & Fitter Scholorship for Eligible Candidates
Note: అతి తక్కువ ఫీజులకు సీటు ఇవ్వబడును
Sabbavaram, Visakhapatnam (Dt.) 531035
Contract: 83090 08289

**APOSS** (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్)
Direct: SSC & Inter ( Any group ) One Sitting pass Guarantee, DMK Junior College, Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

**SREE KUSUMA HARANATH COLLEGE OF EDUCTION (D.ED.,)**
2017-19 Batch సీట్లు అతి తక్కువ ఫీజులకు ( 1 సం. కలిసొచ్చును )
2017-19 Batch సీట్లు కూడా అతి తక్కువ ఫీజులకు ఇవ్వబడును.
Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

**వంద సమస్యలు - ఒకే పరిష్కారం**
శ్రీ లలితా నవరాత్రులలో జరుగు చండీ, నవదుర్గ, పంచశక్తి, దశమహావిద్య, లలితా, అష్టకాళీ, దుర్గ, భైరవి, వనదుర్గ, షణ్ముఖశక్తి పూజలు, అభిషేకం, జపం, హోమంలో పాల్గొని సమస్యలు పరిష్కరించుకోండి.
శ్రీ రుద్రా జ్యోతిషాలయం
98481 84660
0891-2764660

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదే విజయం

## - సుబ్బారెడ్డి



అమలాపురం : సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 150 సీట్లు పైబడి గెల్చుకుని అధికారం చేపట్టడం ఖాయమని ఒంగోలు మాజీ ఎంపీ వై.వి.సుబ్బారెడ్డి జోస్యం చెప్పారు. అమలాపురం రూరల్ మండలం ఈదరపల్లిలో రావాలి జగన్-కావాలి జగన్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన గడప గడపకూ వెళ్లి జగన్ అమలు చేయనున్న నవ రత్నాల పథకాలను వివరించారు. రాష్ట్రంలో ఐటి దాడులు జరుగుతుంటే చంద్రబాబు నాయుడు తనకేదో అన్యాయం జరిగినట్లు వాపోవడం పట్ల ఆయన ఆక్షేపించారు. గత నాలుగేళ్లుగారాష్ట్రంలో అరాచకపాలన సాగుతుందని, అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆయన ఆరోపించారు. అమలాపురంలో భారీగా కార్య కర్తలతో కలిసి ఇంటింటికి తిరిగారు. నియోజక వర్గంలో అనేక సమస్యలను గుర్తించామని, తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తానని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి కో ఆర్డినేటర్, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. రాష్ట్రంలో జగన్ పాదయాత్రలో లక్షలాది మంది సమస్యల ఫిర్యాదులు వస్తున్నాయని, ప్రజల కష్టాలు తెలుసుకుని అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామన్నారు.

# కాళీమాతా ఆలయంలో నేటి నుండి దేవీనవరాత్రి ఉత్సవాలు



విశాఖపట్నం: నగరంలో రామకృష్ణ బీచ్ ప్రాంతంలో కొలువుదీరిన కాళీమాత దేవాలయం లో దేవీ నవరాత్రి ఉత్సవాలు నేటి నుండి 19వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు భబతారిణి ఛారిటబుల్ ట్రస్టు సుదీప్త బెనర్జీ తెలిపారు. ఆలయ ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బెనర్జి మాట్లాడుతూ కోటికుంకుమార్చన, నవావర్ణ పూజ మహో త్స వాలు జరుగుతాయన్నారు. వేదపండితులచే ఉదయం 9 గంటలనుంచి 12 వరకు సాయం కాలం 4.10 నుండి 6 గంటల వరకు ప్రతిరోజు జరుగుతాయన్నారు. పలు సాంస్కృతిక భజనలు, పాటలు, నృత్యం, కూచిపూడి కార్యక్ర మాలు జరుగుతాయన్నారు. వైదికరత్న వెంపరాల భాస్కరశర్మతోపాటు ఇంకా 9 మంది పండితులచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సవవర్ణ పూజ, హెూమం ప్రతిరోజు ఉదయం తొమ్మిదవ రోజున (19న) పూర్ణాహుతి చేపడుతున్నట్లు చెప్పారు. అక్టోబర్ 10 నుండి నవరాత్రి పూజాకలస ప్రతిష్టాపన మొదలవుతుందని తెలియజేశారు.

ఈ సమావేశంలో ఆలయ ప్రతినిధులు సుబ్బారావు, వివిఎస్.రావు, అంజ నేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు

విశాఖపట్నం: సింహాచలం శ్రీ సింహాద్రినాధుని దర్శనార్ధం మంగళవారం వివిధ రంగాల ప్రముఖులు సింహగిరికి విచ్చేసారు దూరదర్శన్ వ్యాఖ్యాత డా॥ఓలేటి పార్వతీశం దంపతులు మరియు సినీనటుడు సుబ్రహ్మణ్యం దంపతులు రేడియో న్యూస్ రీడర్ జీడిగుంట్ల రామచంద్ర మూర్తి మరియు సీఎం ఆర్ అధినేత మావూరి వెంకటరమణ దంపతులు స్వామిని దర్శించుకున్నారు ముందుగా ఆలయ అధికారులు ఆలయ సాంప్రదాయప్రకారం సాధర స్వాగతం పలుకగా అంతరాలయంలో గోత్రనామాలతో ప్రత్యేక అర్చనలు అనంతరం కప్పస్థంభం ఆలింగనం చేసుకోగా బేడా మండపంలో వైదికులు ఆశీర్వచనం పలుకగా ఆలయ అధికారులు వీరికి స్వామి చిత్రపటం తీర్ధప్రసాదములు అందజేశారు

## పరిసరాలను పరిరక్షించుకోండి

పెద్దాపురం: నివాస ప్రాంతాల పరిసరాలలో పరిశుభ్రత పట్ల ప్రజలు శ్రద్ధ వహించి ఆరోగ్యం కాపాడుకోవాలని స్థానిక ఏరియా ఆసుపత్రి యూనిట్ ఇన్‌ఛార్జి వైద్యురాలు వెన్నా పద్మ దీపిక అన్నారు. స్థానిక చాపలవీధిలో నిర్వహించిన సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై జరిగిని అవగాహన సదస్సులో ఆమె ప్రసంగించారు. సీజనల్ వ్యాధులు అతివేగంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో ప్రజలు వాంతులు, విరేచనాలు, వంటివి వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తగిన చికిత్స పొందాలని తెలిపారు. తమ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా నిత్యం శ్రద్ధ వహించాలని తెలిపారు. వీధిలో గల ప్రతి ఇంటిని పరిశీలించి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చాపల వీధిలో గల గృహస్థులు, ప్రజలు పిల్లలు, వృద్ధులు పలువురు పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

పెద్దాపురం: వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా ఏర్పాటుచేసిన ఉచిత పశు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎఎంసి చైర్మన్ ముత్యాల వీరభద్రరావు అన్నారు. మండల పరిధిలోగల దివిలి గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలుచేస్తున్నదని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం 180 పశువులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాగాల ఉమామహేశ్వరరావు, సూర్యప్రకాష్‌రెడ్డి పశువైద్య అధికారి వయ్యూం,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాసవి కన్యాకాపరమేశ్వరి ఆలయంలో దేవినవరాత్రులు

అమలాపురం : స్థానిక మెయిన్‌రోడులోగల శ్రీవాసవి కన్యాకాపరమేశ్వరి ఆలయంలో దేవినవరాత్రులు ఈనెల 10 బుదవారం నుండి18 గురువారం వరకూ జరుగునని ఆలయ ఉత్సవకమిటి చైర్మన్ యెండూరి వెంకట్రామయ్య ఒకప్రకటనలో తెలపారు. దేవినవరాత్రుల మహెూత్సంలో విజయవాడ కనకదుర్గ మ్మను ఏ అలంకాంరాలతో అలంకరిస్దారో ఆరూపాలతో శ్రీవాసవి కన్యాకాపరమేశ్వరి దేవిని బ్రహ్మశ్రీ ఉపద్రష్ఠ విక్రమాదిత్య ఆద్వర్యంలో అలంకరించనున్నట్లు తెలిపారు. ఈతోమ్మిదిరోజులు సామూహిక కుంకుమపూజలతోపాటు లలితాపారాయణం, కోలాటం, లక్ష కుంకామార్చన, దీపాలంకరణసేవ వంటి కార్యక్రమములు జరుగునని తెలిపారు. కావు భక్తులు పైకార్యాక్రమాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకోని తీర్థప్రసాధములు స్వీకరించుకోవాలని శ్రీవాసవి కన్యాకాపరమేశ్వరి వైశ్య సంఘం ఉత్సవకమిటి చైర్మన్ యాండూరి వెంకట్రామయ్య,సంఘ అధ్యక్షులు యాండూరి నాగేశ్వరరావు, కార్యదర్శి నంబూరి మూర్తి, కోసాధికారి వరధా సూరిబాబు, వంకాయల కాశీలు ఒక ప్రకటనలో కోరారు.

## నేటి నుండి 18 వ తేదీ వరకు శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో ఈ సంవత్సరం శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం పిఆర్వో తులా.రాముడు తెలిపారు.నేడు ఉదయం 8 గం.లకు శ్రీ దుర్గమ్మవారు అన్నవరం గ్రామంలో కొలువైయున్న శ్రీ మరిడమ్మ అమ్మవారి ఆలయం నుండి 108 మంది సువాసినులుచే 108 కలశములతో ఉత్సవ ప్రాంతమైన అన్నవరం దేవస్థానం బస్సు గ్యారేజీ వరకు అత్యంత వైభవంగా ఊరేగింపు జరుగును.తదుపరి విఘ్నేశ్వరుని పూజ,పున్యహవాచనము,మండప ఆవాహన అమ్మవారి యొక్క కలశ విగ్రహ స్దాపన విశేష పూజ,నీరాజన మంత్ర పుష్పములు జరుగును.అనంతరం అన్నవరం దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎమ్.జితేంద్ర గారిచే అమ్మవారి విజయపతాక ఆవిస్కరణ జరుగును.అలాగే నవరాత్రి మహోత్సవాలు తొమ్మిది రోజులు తొమ్మిది అవతారాలలో అమ్మవారు విశేష అలంకరణలతో భక్తులకు దర్శనము ఇస్తారు.అలాగే నవరాత్రులలో చివరి రోజు అనగా 18 వ తేదీ సాయంత్రం 4 గం.లకు దేవస్థానం జూనియర్ కాలేజీ గ్రౌండ్ నందు ఆంధ్రప్రదేశ్‌లోనే మొట్టమొదటి సారిగా 35 అడుగుల ఎత్తుగల బొమ్మను(మహిసాసురవధ) బాణాసంచాతో దేవస్థానం ఈవో ఎమ్.జితేంద్ర గారిచే నిర్వహించబడును.

### ఘనంగా కనకదుర్గమ్మవారి ఆలయంలో లలితా సహస్రహోమం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం కొండదిగువన తొలిపావాంచ వద్ద వేంచేసిన కనక దుర్గమ్మవారి ఆలయంలో అమాస్య పర్వదినాన్ని పురష్కరించుకొని మంగళవారం లలితా సహస్రహోమం అత్యంత ఘనంగా జరిగింది.గణపతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## పోలీసింగ్ వ్యవస్థపై

# విద్యార్ధులకు అవగహన .....



కంచరపాలెం : కంచరపాలెం పోలీస్ స్టేషన్‌లో మంగళవారం మద్యాహ్నం ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్ధులకు పోలీసింగ్ వ్యవస్థపై సి .ఐ అశోక్ కుమార్ అవగహన కల్పించారు . ఈనెల 21 న పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్ధులచే ఒపిన్ హౌస్ పేరిట అవగహన కార్యక్రమలు నిర్వహిస్తునమన్నారు . ఈసందర్బంగా ఆయన మాట్లడుతూ ఇప్పటికే ప్రజల సౌకర్యార్థం ఎల్.హెచ్ .ఎం .ఎస్ పేరిట యాప్‌ను రుపొందించడం జరిగిందన్నారు. అదేవిదంగా నేరాలు నియంత్రించేందుకు డీ .కోడ్స్, బ్లు.కోడ్స్ సిబందితో గస్తీ నిర్వహిస్తునమన్నారు. ప్రజలు తమ పరిశర ప్రాంతల్లో అసాంఘిక కార్యక్రమాలు జరిగిన, అనుమానితులు సంచరించిన తక్షణం సమీప పోలీస్ స్టేషనుకు గాని 100కు ఫోన్‌చేసి సమచారం అందించాలన్నారు. అంతకుముందు కార్యక్రమంలో బాగంగా పోలీస్ స్టేషన్ కేసులు ఏ విదంగా నమోదు చేస్తారు , ఎఫ్ .ఐ .ఆర్ కాఫీ , ఎ కేసుకు ఏ విధమైన సెక్షన్ విధిస్తారన్న విషయంపై విద్యార్ధులకు పూర్తిస్థాయిలో అవగహన కల్పించారు . కార్యక్రమంలో ఎస్ .ఐ లు ఉమమహేశ్వరావు , సూర్యనారాయణ పెద్ద సంఖ్యలో సిబ్బంది పాల్గున్నారు .

# ప్రజాదర్బార్‌తో ప్రజలకు చేరువయ్యాం

## - ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం: ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ స్పష్టంచేశారు. అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తున్నామని వివరించారు. విశాఖ దక్షిణం, 25వ వార్డు, ఎంవిడిఎం పాఠశాల ఎదురుగా ప్రజాదర్బార్ నిర్వించారు. ప్రజలనుంచి వినతులు స్వీకరించి సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ డయల్ యువర్ ఎమ్మెల్యే, ప్రజాదర్బార్ ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యామన్నారు. ఈ సందర్భంగా పలు నిరుపేద కుటుంబాలకు ఎమ్మెల్యే స్వంత నిధులతో ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు వాసుపల్లి దానేష్, కొల్లి సింహాచలం, తిత్తి సాయిబలరాం, మైలపల్లి శ్రీను, రహీంతుల్లా, సత్యవతి, గుంపిన అప్పలరాజు, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.



*ప్రజాసంకల్పనయాత్రలో ఉన్న వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డిని అమలాపురం వై.సి.పి.నాయకలు వంటెద్దు వెంకయ్యనాయుడు ఆత్వర్యంలో విజయనగరం జిల్లా చీపురుమల్లి నియోజకవర్గంలో కలిసారు. జగన్‌ను కలిసిన వారిలో తిక్క బాబి,యాళ్ళ బాబి,కె.ఎల్.నాయుడు తదితరులు ఉన్నారు.*

# రూ.2,198కోట్లు రుణాలు మంజూరు

## - ఆర్ఎం నరసింహామూర్తి



అమలాపురం : ఈ ఏడాది బడ్జెట్‌లో కోనసీమ రీజియన్ పరిధిలో అడ్వాన్స్‌గా రూ.2,198కోట్లు రుణాలు మంజూరు చేయడం జరిగిందని ఎస్‌బిఐ రీజియన్ మేనేజర్ వేమూరి నరసింహమూర్తి చెప్పారు. స్థానిక కె.అగ్రహారంలోని ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచి ఎదురుగా శ్రీ జానకిరామర్స్ కళ్యాణ మండపంలో మెగా కార్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్ఎం ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ఎం నరసింహారావు మాట్లాడుతూ ఎస్‌బిఐ అమలాపురం ప్రాంతీయ కార్యాలయం శాఖ తరపున పరిసర ప్రాంతాల నుంచి జగ్గన్నపేట, అమలాపురం క్లస్టర్ పరిధిలోని సుమారు 30 బ్రాంచిలు కలిపి 30 బ్రాంచీలు కలిపి మెగా కారు లోన్ మేళా నిర్వహించడం జరిగిందని అన్నారు. అతి తక్కువ వడ్డీకి కారు రుణాలు పొంది దసరా, దీపావళి పండుగలలో ఆనందంగా గడపాలన్నారు. ఈ ప్రాంత ప్రజలకు 13 కంపెనీలకు చెందిన రూ.6లక్షల నుంచి రూ.35లక్షలు విలువైన కార్లు ప్రదర్శనలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్లన్నింటికి అర్హతలను, ఆదాయాలను బట్టి మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. బడ్జెట్‌లో రూ.254కోట్లు రుణాలు కేటాయించగా, గత సెప్టెంబర్ 145కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. వ్యవసాయం, వ్యాపారం, వ్యక్తిగత రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యక్తిగత రుణాలుగా కారు రుణాలు ఇవ్వడం జరుగుతుందని, దీనిలో భాగంగా కారు మేళాను అమలాపురంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. వ్యాపార అవసరాల నిమిత్తం సుమారు రూ.27 కోట్లు రుణాలు ఇవ్వాల్సి ఉందన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు సుమారు రూ.86కోట్లు ఇవ్వలసి ఉండగా, ఇప్పటికే రూ.53కోట్లుఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. వ్యక్తిగత రుణాలు సుమారు రూ.39కోట్లు ఇవ్వవలసి ఉండగా, కేవలం రూ.10కోట్లు మాత్రమే మంజూరు చేసామన్నారు. ఇంకా రూ.29కోట్లు ఇవ్వవలసి ఉండగా, కారు రుణాలు వ్యక్తిగత రుణాలుగా మంజూరు చేస్తున్నామన్నారు. కారు లోన్సు, నెలవారీ జీతాలపై వ్యక్తిగత రుణాలు, డిపాజిట్లపై రుణాలు, ఎల్ఐసీ పాలసీలపై రుణాలు మంజూరు చేస్తామని వివరించారు. గృహ రుణాలు రూ.138కోట్లు బడ్జెట్ ఇవ్వగా, ఇప్పటికే రూ.90కోట్లు మంజూరు చేసామని అన్నారు. సుమారు 60 కారు రుణాలకు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ డి.రాంకుమార్, చీఫ్ మేనేజర్లు రమేష్‌బాబు, ఎస్.వి.సత్యనారాయణ, డి.రామ్‌కుమార్, ఎల్‌పిసి మేనేజర్ ఆర్.ఎస్.వేణుగోపాల్, హెచ్‌ఎల్ఎస్‌టి వెంకట శ్రీనివాస్, బిఎంలు ఎల్.బి..ఎస్.రామకృష్ణ, కె.సుధీర్‌కుమార్, విష్ణుకుమార్, ఆర్ఎసిసి మేనేజర్ శివానాయక్, ఎఫ్‌డి పూర్ణిమ, అనిల్, ఇందిర, హెూమ్ లోన్ కౌన్సిలర్ షేక్ అబ్దుల్ ఖాదర్, ఇతర బ్యాంకు మేనేజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

## సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.కె.ఎస్.వి.కుమార్



విశాఖపట్నం: 279 జీవో రద్దు చెయ్యాలని, అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు/అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమానపనికి సమానవేతనాలు చెల్లించాలని, వివక్షత చూపకుండా ఇతర కార్పొరేషన్ల వలే జివిఎంసి పర్మినెంట్ ఉద్యోగులకు 010 పద్దు క్రింద జీతాలు చెల్లించాలని, సిపిఎస్ రద్దు చెయ్యాలని, స్వీపర్సు కాలనీలు నిర్మించాలని కోరుతూ ఈరోజు పారిశుధ్య కార్మికులు జోన్-2 ఆఫీస్ వద్ద నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.కె.ఎస్.వి.కుమార్ మాట్లాడుతూ విశాఖనగరంలో డెంగ్యూ, మలేరియా జ్వరాలు వచ్చాయని అటువంటి సమయంలో సమ్మె చేయరాదని గత నెల 1వ తేదీ నుండి చేయాల్సిన సమ్మెను వాయిదా వేశామని, ఈలోగా చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలని 35 రోజులపాటు అవకాశం ఇచ్చినా పరిష్కరించలేదన్నారు. అందుకే గత్యంతరం లేక అక్టోబర్ 4నుండి సమ్మె చేస్తున్నామని ఈ పరిస్థితికి చంద్రబాబుదే బాద్యత అని అన్నారు. అమరావతిలో జరిగిన చర్చలు విఫలం అయ్యాయనీ మున్సిపల్ కాంట్రాక్టు/అవుట్‌సోర్సింగ్ కార్మికులకు, పర్మినెంట్ ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు.

యూనియన్ ప్రధానకార్యదర్శి టి.నూకరాజు మాట్లాడుతూ ప్రభుత్వం మరియు అధికారులు సమ్మెను దెబ్బతీయటానికి కవ్వింపు చర్యలకు, నిర్భందానికి పాల్పడితే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు నగర కార్యదర్శి ఎం.సుబ్బారావు, యూనియన్ ప్రధానకార్యదర్శి టి.నూకరాజు, ఈశ్వరరావు, అప్పలరాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

# నేనున్నాను.. బాధితులకు జగనన్న భరోసా..





**మొదటి పేజీ తరువాయి**

నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందనే నమ్మకంతోనే తామంతా పార్టీలో చేరినట్లు తెలిపారు.

**వైఎస్సార్ విగ్రహావిష్కరణ**

అంతకుముందు ముచ్చర్లలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని నియోజకవర్గ సమన్వయకర్త బొత్స అప్పల నర్సయ్యతో కలిసి వైఎస్ జగన్ ఆవిష్కరించారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా కాపు, బలిజ, ముస్లిం మైనార్టీలు జననేతను హృదయపూర్వకంగా కలిశారు. తమ సంక్షేమం కోసం ప్రజాసంకల్పయాత్రలో ఇచ్చిన హామీలపై హర్షం వ్యక్తం చేశారు. జననేత పాదయాత్రకు కాపు, మైనార్టీ నేతలు సంఘీభావం ప్రకటించారు.

**చిత్రీ పట్టిన జననేత**

ప్రజాసంకల్పయాత్రలో భాగంగా గజపతినగరం మండలంలోని ముచ్చర్లలోని వడ్రంగి కులస్థులను జననేత కలిశారు. వడ్రంగి చిత్రీ పట్టిన రాజన్న తనయుడు వారి కష్ట సుఖాలను తెలుసుకున్నారు. కలప లభ్యత ఎక్కువగా ఉందని, ఆధునిక పనిముట్లు కొనుక్కునే ఆర్థిక స్థోమత లేక జీవనోపాధి కోల్పోతున్నామని జననేత ముందు ఆవేదన వ్యక్తం చేశారు. వారి సమస్యలు తెలుసుకున్న జననేత వారికి కొండంత భరోసా కల్పిస్తూ ముందుకు సాగారు.

**282వరోజు ప్రారంభమైన ప్రజాసంకల్పయాత్ర**

చీపురుపల్లి : రాష్ట్రంలో అవినీతి, అరాచక పాలనకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలుస్తూ ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్. జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర విజయనగరం జిల్లాలో అనంతవాహినిలా సాగుతోంది. మంగళవారం ఉదయం జననేత 282వ రోజు పాదయాత్రను గుర్ల మండలం గరికవలస నుంచి ప్రారంభించారు. అక్కడి నుంచి గజపతి నగరం నియోజకవర్గంలోని కెంగువ, ముచ్చెర్ల, కొండపేట క్రాస్ మీదుగా జిన్నం వరకూ ప్రజాసంకల్ప యాత్ర కొనసాగనుంది.

జననేత వైఎస్ జగన్‌ను కలవడానికి ఉదయం నుంచే పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తలు, పార్టీ నేతలు తరలివచ్చారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి రాజన్న తనయుడికి ఘనస్వాగతం లభించింది. ఇక ప్రజలు తమ సమస్యలను జననేతకు విన్నవించుకుంటున్నారు. వారి సమస్యలను విన్న వైఎస్ జగన్, వారికి భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు.











## బాధితులకు బాసటగా కె.కె.రాజు



విశాఖపట్నం : ఉత్తర నియోజికవర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కె.కె.రాజు గత నెలలో పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న ప్రజాసంకల్ప యాత్రకు మద్దతుగా సంగీబావయాత్ర నిర్వహించినపుడు 35 వార్డు లో గల తిక్కట వెంకట రమణ అనే వికలాంగుడు వీల్ చైర్ కోసం ఆర్జి పెట్టుకోగా స్పందించిన కె.కె.రాజు ఆయనకు వీల్ చైర్ కొని మంగళవారం అందజేశారు

ఆలాగే ఈ వార్డులో గత ఆరునెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న పార్టీ భూత్ కమిటీ సభ్యులు అయిన ఉమ్మడి తులిసిరావు మందులు ఖర్చులు నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు , వికలాంగులుగా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ చేదోడుగా ఉంటుంది అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో 35 వార్డు వై కా పా అధ్యక్షుడు కట్టుమూరి సతీష్, భూత్ కన్వీనర్ పులరాజు శ్రీలం, ఆదినారాయణ, గోవింద రాజు, చిన్ని, స్వామి, సతీష్ పాల్గొన్నారు



జగనన్న కు తోడుగా జగన్ రావాలి..జగన్ కావాలి గడపగడపకు నవరత్నాలు కార్యక్రమంలో భాగంగా 44వార్డులో ఓ మహిళ గొంతు వ్యాధితో బాధపడుతున్న సమాచారం తెలుసుకున్న డాక్టర్ పీవీ రమణమూర్తి వెంటనే స్పందించి ఆమె వద్దకువెళ్లి ఆరోగ్యం గురించి అన్నివిషయాలు అడిగి తెలుసుకుని మెడికల్ రిపోర్టులు పరిశీలించారూ. అనంతరం ఆమెకు వైద్యం కోసం సంబంధిత డాక్టర్ తో మాటలాడి వైద్యసహయం చేస్తానని హామీ ఇచ్చారు.

# ఆరోగ్యశ్రీ మరింత పటిష్టవంతం చేస్తాం

## రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకే 'నవరత్నాలు'

## దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డా. పి.వి. రమణమూర్తి

జ్ఞానాపురం : పేదప్రజల ఆరోగ్య పరిరక్షణ కొరకు మహానేత ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీని నేటి పాలకులు తుంగలోతొక్కుతూ నిర్వీర్యం చేస్తున్నారని, మళ్లీ ఆరోగ్యశ్రీని మరింత పటిష్టం చేసే దిశగా వైఎస్ఆర్ సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేశారని విశాఖ దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి పేర్కొన్నారు. మంగళవారం 44వ వార్డు జ్ఞానాపురం ప్రాంతంలో బూత్ నెం. 17, 18, 20, 28లలో బాబా కాలనీ, జెఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీ, సెబెస్టియన్ నగర్ తదితర వీధులలో జగనన్నకు తోడుగా జగన్ రావాలి.. జగన్ కావాలి.. గడప గడపకూ నవరత్నాలు కార్యక్రమాన్ని వార్డు అద్యక్షుడు ఎన్ మైఖేల్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ





కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి ఇంటింటికీ వెళ్లి జగన్ నవరత్నాలుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ముఖ్యంగా ఈ ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతంగా గుర్తింపు పొందిందని, ఇక్కడ అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని, వీరందరికీ వైద్యం, మంచినీరు, తదితర మౌలిక వసతుల కల్పించాలని ఆయన దృష్టికి ప్రజలు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో 'ఎవర్ గ్రీన్'గా గుర్తుండిపోయే పథకం ఆరోగ్యశ్రీ. ఈ పథకంపై భారతదేశంతోపాటు ప్రపంచ దేశాలు సైతం చర్చించుకునే స్థాయికి చేరుకుందంటే ఆరోగ్యశ్రీ యొక్క గొప్పతనమెంటో ప్రతీ ఒక్కరికీ అర్థమౌతోందన్నారు. నేటి పాలకులు ప్రజా సంక్షేమాన్ని మరిచి ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారని ఆయన ప్రభుత్వ విధానాలను ఎద్దేవా చేశారు. నగరంలో విషజ్వరాలు, మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులతో స్థానిక ప్రజలు అనేక ఇక్కట్లకు గురౌతున్నారని, విష జ్వరాల నివారణకు ప్రభుత్వ చర్యలు శూన్యమని ఆయన అన్నారు. వార్డులో ఓ మహిళ గొంతు వ్యాధితో దీర్ఘకాలికంగా బాధపడుతోందని స్థానికులు డాక్టర్ రమణమూర్తి దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు స్పందించిన డాక్టర్ రమణమూర్తి బాధితురాలిని పరామర్శించి తగిన వైద్య సహకారాలందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి జాన్ వెస్లే, నగర మైనారిటీ నాయకులు షరీఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి లండా రమణ, వార్డు నాయకులు బోండాల రామారావు, ఎస్. డిల్లీరావు, గొలగాని కిరణ్, ప్రసాదుల అరుణ్, వాకముళ్ల జోగారావు (మురళి), ఆలేటి చరణ్, కొలుసు జోజి, ఎన్. సంధ్యారాణి, మచ్చ జ్యోతి, అరసాడ లక్ష్మి, నీలి ఉదయ్ కుమార్, 26వ వార్డు అధ్యక్షుడు అలుపనక కనకరెడ్డి, వి. సుబ్రహ్మణ్యం, యాసిన్, సుబ్బిరెడ్డి, అధిక సంఖ్యలో మహిళలు, వైకాపా అభిమానులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్ మూర్తి ఆశయాల సాధనకు కృషి

## గీతం సంతాప సభలో ఛాన్సలర్



సాగర్‌నగర్ : గీతం అధ్యక్షులు, మార్గదర్శి, దార్శనికుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్ మూర్తి ఆకస్మిక మృతి ఎంతో బాధాకరమైన విషయమని, ఆయన ఆశయాల సాధనకు విశ్వవిద్యాలయంతో అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరు కృషి చేయాలని అదే ఆయనకు అర్పించే నివాళి అని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రామకృష్ణారావు పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన సంతాప సభలో ఛాన్సలర్ ప్రసంగించారు.డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్ మూర్తి ఒక వ్యక్తి కాదని సంస్థ అని పేర్కొన్నారు. విశాఖ రుషికొండ తీరప్రాంతంలో ఇసుక తిన్నెల పై గాంధీ ఆశయాలతో గీతంను స్థాపించి హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలతో అంతర్జాతీయ విద్యాలయంగా తీర్చిదిద్దడం సామాన్యమైన విషయం కాదన్నారు. డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి వివిధ రంగాల ద్వారా ఎందరి జీవితాలలోనో వెలుగులు నింపారని పేర్కొన్నారు. ఆయన కలలు కన్న విధంగా గీతంను ప్రపంచ స్థాయి ప్రధమ శ్రేణి ఉన్నత విద్యాసంస్థగా అభివృద్ధి చేయడానికి ప్రతి ఒక్కరి కృషి అవసరమన్నారు. గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు మాట్లాడుతూ గడిచిన 14 సంవత్సరాలలో గీతం ప్రగతి అనూహ్యంగా ఉన్నత స్థాయిలో ఉండడానికి కారణం డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్ మూర్తి ప్రణాళికాయుత అడుగులు కీలకమన్నారు.గీతం అమరావతి ప్రాంగణాన్ని నెలకొల్పడం, భోధనతో పాటు పరిశోధనలలో అధిక ప్రాధాన్యత ఇవ్వడం, ఏటా 100 మంది విదేశీ విద్యార్థులకు ప్రవేశం కల్పించడం, చేరిన ప్రతి విద్యార్థికి జీవితంలో స్థిరపడే అవకాశాలు సృష్టించడం జరగాలని డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్ మూర్తి సూచించేవారని తెలిపారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ గీతం ప్రగతి వెనక డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి ఆలోచన విధానం, ఎంతో ధైర్యంగా వ్యవహరించే తత్వం కీలక పాత్ర పోషించాయన్నారు.గీతం ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.పోతరాజు, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షిలా, దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.గంగాధర ప్రసాద్, గీతం ఛీఫ్ ఇంజనీర్ రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొని డాక్టర్ ఎమ్,వి,వి,ఎస్.మూర్తితో తమకుగల అనుభందాన్ని తెలయజేసారు.

గీతం పాలక మండలి సభ్యుడు ఎమ్.శ్రీ భరత్ మాట్లాడుతూ గీతం విద్యాసంస్థను తన తాతగారైన డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్ మూర్తి మానస పుత్రికగా భావించేవారని, సంస్థలో పనిచేసే వారిలో నాయకత్వ లక్షణాలు గుర్తించి ప్రోత్సహించేవారని పేర్కొన్నారు. గీతం ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలన్న ఆయన ఆశయాన్ని సాధించడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గీతం పాలకమండలి సభ్యులు ఎమ్.భరధ్వాజ్, గీతం కార్యదర్శి బి.వి.మోహన్‌రావు, కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొని డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి చిత్ర పటం వద్ద నివాళులు అర్పించారు. యు.జి.సి ఛైర్మన్ సహ దేశ విదేశాలలోని ప్రముఖులు పంపిన సంతాప సందేశాలను సభలో చదివి వినిపించారు.

# యువనేస్తం దరఖాస్తులు పెరిగేలా లోకేశ్ ఆదేశం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ముఖ్యమంత్రి యువనేస్తంలో ఇప్పటివరకు 2.56 లక్షల మంది అర్హత సాధించారని, ఇప్పటికే 1,64,613 మందికి నిరుద్యోగ భృతి చెల్లించినట్లు మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. యువనేస్తం అమలు తీరుపై మంత్రులు నారా లోకేశ్, కొల్లు రవీంద్ర ఈ రోజు అధికారులతో సమీక్షించారు. పొరపాటున భృతి వదులుకున్న వారు నేరుగా భృతి పొందేలా వెబ్‌సైట్‌లో సదుపాయం కల్పించాలని అధికారులను మంత్రి లోకేశ్ ఆదేశించారు. ఎక్కువ మంది యువత దరఖాస్తు చేసుకొనేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల్లో చదువుకున్న విద్యార్థుల విద్యార్హతల ధ్రువీకరణ త్వరితగతిన పూర్తిచేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వివిధ పరిశ్రమలను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసేలా చర్యలు వేగవంతం చేయాలన్నారు. నైపుణ్యాభివృద్ధి, అప్రెంటిస్, మాడ్యూల్స్, పోటీ పరీక్షల కోచింగ్ ఈ నెల 30లోగా పూర్తి చేయాలని లోకేశ్ అధికారులకు సూచించారు.

# జగన్‌ను కలిసిన బర్కత్ అలీ ..



విశాఖసిటి : ఇటివలే వైకాపా విశాఖ పార్లమెంట్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు గా నియమితులైన బర్కత్ అలీ విజయనగరం జిల్లాలో ప్రజాసకల్ప పాదయాత్ర చేస్తున్న వైస్సార్సీపీ అధ్యక్షుడు జగన్ ని మంగళవారం ఉదయం కలిశారు. ఈమేరకు తనకు విశాఖ పార్లమెంట్ మైనార్టీ బాధ్యతలు అప్పగించడం పట్ల జగన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

విశాఖ జిల్లాలో మైనార్టీ విభాగాన్ని బలోపేతం చేయాలని ఈసందర్బంగా జగన్ బర్కత్ అలీ కి సూచించారు. బర్కత్ అలీ తో అధికసంఖ్యలో జగన్ ను కలిసిన ముస్లిం సోదరులు పాదయాత్ర విజయవతం కావాలని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు .

# విజయనగరం ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

### జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు

విజయనగరం : జిల్లా కేంద్రంలో అక్టోబర్ 20 నుండి 22 వరకు మూడురోజుల పాటు విజయనగరం ఉత్సవాలాను ప్రతిష్టాత్మకంఆ చేపట్టి ఘనంగా నిర్వహించాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ సమావేశమందిరంలో ఉత్సవకమిటీ జీవిత సభ్యులు, జిల్లా అధికారులు, జిల్లా మంత్రి, భూగర్భ గనులశాఖ మంత్రి సుజయకృష్ణరంగారావు, జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులతో కలిసి ఉత్సవ ఏర్పాట్లను, పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉత్సవ నిర్వహణ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కోరారు.

జిల్లా నలుమూలల నుండి వచ్చే సందర్శకులకు విజయనగరం రాచరిక, విద్యా, సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉత్సవాలు నిర్వహించాలన్నారు.

ఉత్సవాల నిర్వహణకు అయోధ్య మైదానం, ఆనందగజపతి ఆడిటోరియం, క్షత్రియ కల్యాణమండపం, కోట, గురజాడ కళాభారతి, విజ్జిస్టేడియం, సంస్కృతిక కళాశాల వైదికలు కానున్నాయి.



విజయనగరం ఉత్సవ సమావేశంలో మంత్రి గంటా

**ప్రత్యేక నిధులు మంజూరుకు కృషి**

ప్రతీయేటా విజయనగరం ఉత్సవాలు నిర్వహిస్తున్నందున ఏ ఏడాదికి ఆ ఏడు నిధులు సమస్య లేకుండా ముఖ్యమంత్రితో చర్చించి విజయనగరం ఉత్సవాల నిమిత్తం ప్రతీయేటా 2కోట్ల రూపాయలు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని మంత్రి గంటా హామీ ఇచ్చారు. ఆ నిధులతో విజయనగరం ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకవచ్చని తెలిపారు. పోటీ ద్వారా ఈవెంట్ మేనేజర్లతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. సిరిమానోత్సవం ప్రశాంతంగా జరగాలని ఆదేశించారు.. ఉత్సవాలపై ప్రత్యేక యాప్ రూపొందిస్తామని, దాని ద్వారా ప్రజల నుండి అభిప్రాయాలు సేకరిస్తామని మంత్రి స్పష్టం చేశారు. సిరిమానోత్సవాల్లో భాగంగా పట్టణంలో ఎక్కడా రాజకీయపార్టీల ప్లెక్సీలను ఏర్పాటు చేయకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, సంయుక్త కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి, సంయుక్త కలెక్టర్ -2 జె. సీతారామారావు, డిఆర్‌ఓ జె. వెంకటరావు, ఉత్సవ జీవితకాల సభ్యులు కాపుగంటి ప్రకాష్; జి. శివకుమార్, ఐవిపి రాజు, యం. కాశీవిశ్వేశ్వరుడు, డాక్టర్ బిఎస్ఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# టాటా మోటార్స్ ప్యాసింజర్ వాహనాల నూతన షో రూమ్ ప్రారంభం ..




కంచరపాలెం : టాటా మోటార్స్ ప్యాసింజర్ వాహనాల నూతన అత్యాధునిక పాసెంజర్ షో రూమ్ మరియు వర్క్ షాప్ ను మంగళవారం మర్రిపాలెం ప్రధాన రహదారి కి అను కొని వున్నా హై వే మార్గము లక్ష్మీనగర్ మర్రిపాలెం లో ప్రారంభించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టాటా మోటార్స్ ఎండి సిఇఒ గ్యు టెర్ బుచై క్ ఈ కార్యక్రమానికి ముఖ్య తిథిగా విచ్చేసి షో రూమ్ ను ప్రారంభించారు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి షో రూమ్ లో ఉన్న అత్యాధునిక నూతన కార్ల మోడళ్లను మరియు వర్క్ షాప్ న ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకాంక్షలతో అనుసంధానం అనేది మా బ్రాండ్ వాగ్దానంతో కీలకం అని మా కొనుగోలు దారులకు ఒక చక్కటి ఉత్పాదనను మరియు ఆనందదాయక అనుభూతిని అందించేందుకు మా నెట్వర్క్ భాగస్వాములతో కలిసి పనిచేస్తున్నామని ఉన్నత అంచనాలతో ఉండే మా కొనుగోలు దారుల అవసరాలను తీర్చేందుకు మేము నిరంతరం మా నెట్ వర్క్ ను విస్తరిస్తుంట మన్నారు .అదే విధంగా త్రీస్టార్ ఆటో ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ డీలర్ ప్రిన్సిపల్ బి రాజేష్ చిట్టిబాబు బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ టాటా మోటార్స్ తో భాగస్వామ్యం మాకెంతో ఆనందదాయకంగా ఉందని విశాఖపట్నంలో ఈ రోజున ఏ సారమును ప్రారంభించడం మాకు ఎంతో ఆనందం కలిగించిందని, మా సూరం లో నూతన కార్లు అత్యాధునిక మోడలో విక్రయాల సందర్భంగా అనుభూతిని అందించేందుకు టాటా మోటర్స్ తో కలిసి పనిచేసేందుకు మరియు రానున్న ఏళ్లలో మా అనుబంధాన్ని పటిష్టం చేసేందుకు మేం కష్టపడి ఉన్నామన్నారు .ఈ మేరకు విశాఖపట్నంలో 2 షోరూంలను కలిగి ఉన్నాయన్నారు . ఆంధ్రప్రదేశ్లో మొత్తం 27 షో రూమ్ లు కంపెనీ కలిగి ఉందని అదే విధముగ 6500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ నూతన సోర్ వ్యాపార పరంగా వ్యూహాత్మకంగా అధునాతన టెక్నాలజీతో ఈ షో రూమ్‌ను రూపొందించామన్నారు.

ఈ షోరూంలో నూతన తరము ఆదరించేలా పీపీ లైన్లను ఇక్కడ కొనుగోలుదార్లకు వర్క్ షాపును కూడా ఆకర్షిస్తుందని ఇది అధునాతన ఉపకరణాలు మరియు ఆధునిక టెక్నాలజీతో వర్క్ షాపును రూపొందించామన్నారు.

ఈ కార్యక్రమంలో టాటా మోటార్స్ ప్యాసింజర్స్ వెకెల్స్ బిజినెస్ యూనిట్ ప్రెసిడెంట్ మయాంక్ పరీక్, టాటా ప్యాసింజర్ సేల్స్ బిజినెస్ యూనిట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### భారత్-విండీస్ టెస్టు

# విద్యార్థులకు ఉచిత ప్రవేశం

### మొబైల్‌ఫోన్లు మినహా ఎలక్ట్రానిక్ వస్తువులకు ప్రవేశంలేదు : సీపీ



హైదరాబాద్: ఈ నెల 12న హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో భారత్- వెస్టిండీస్ మధ్య జరగనున్న రెండో టెస్టు మ్యాచ్‌కు పటిష్ట భద్రతా ఏర్పాటు చేస్తున్నట్టు రాచకొండ పోలీస్ కమిషనర్ మహేశ్ భగవత్ తెలిపారు. టెస్టు మ్యాచ్ నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. 1200 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటుచేస్తున్నట్టు వెల్లడించారు. మొబైల్ ఫోన్లు మినహా ఎలక్ట్రానిక్ వస్తువులను స్టేడియంలోపలకు అనుమతించబోమన్నారు. ప్రతి రోజూ 4వేలమంది పాఠశాల విద్యార్థులకు ఉచిత ప్రవేశం కల్పించనున్నట్టు వెల్లడించారు.

శిరస్త్రానాలు, మంచినీళ్ల సీసాలు స్టేడియం లోపలకు అనుమతించేదిలేదని సీపీ తెలిపారు.

# చెడ్డీ గ్యాంగ్ సంచారం

### విశాఖలో విస్తృత గాలింపు చర్యలు

విశాఖపట్నం: విశాఖ నగరంలో చెడ్డీ గ్యాంగ్ కదలికలపై పోలీసులు అప్రమత్తమయ్యారు. నగర శివార్లలోని పోతిన మల్లయ్యపాలెంలోని పనోరమా హిల్స్‌లో 66 నెంబర్ విల్లా వద్ద ఈ గ్యాంగ్ సంచరించినట్లు అక్కడి సీసీ కెమెరా దృశ్యాల అధారంగా పోలీసులు నిర్ధారించారు. దీంతో వీరి ఆచూకీ కోసం విస్తృత గాలింపు చేపట్టారు. ఈ విల్లా యజమాని లక్ష్మీనారాయణ హైదరాబాద్ నివాసి. అప్పుడప్పుడు విశాఖ వచ్చి వెళుంటారు. ప్రస్తుతం ఈ విల్లాలో చోరీ జరగనప్పటికీ.. చెడ్డీ గ్యాంగ్ గతంలో నగర శివార్లలో దొంగతనాలకు పాల్పడిన ఘటనలున్నాయి. వీరిని పట్టుకుంటే నగరంలో జరిగిన చోరీలకు సంబంధించి ఆధారాలు దొరికే అవకాశం ఉంటుందని పోలీసు వర్గాలు చెబుతున్నాయి.

**LOANS / లోన్స్**
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
**94902 33750**

# భారత్ వృద్ధిరేటు 7.3శాతం.. ఐఎంఎఫ్ అంచనా

వాషింగ్టన్: భారత్ ఈ ఏడాది 7.3శాతం వృద్ధిరేటు సాధించే అవకాశం ఉందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) సంస్థ అంచనా వేసింది. 2019లో వృద్ధిరేటు 7.4శాతానికి పెరిగే అవకాశం ఉందని ఐఎంఎఫ్ తాజాగా విడుదల చేసిన వరల్డ్ ఎకనమిక్ ఔట్‌లుక్ నివేదికలో వెల్లడించింది. 2017లో భారత్ 6.7శాతం వృద్ధిరేటును సాధించింది. పెరుగుతున్న ముడి చమురు ధరలు, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఐఎంఎఫ్ 2018 ఏప్రిల్‌లో ఇచ్చిన వరల్డ్ ఎకనమిక్ ఔట్‌లుక్ నివేదికతో పోలిస్తే 2019లో వృద్ధి రేటు అంచనాలను తగ్గించింది. భారత్‌లో అమలవుతున్న ముఖ్యమైన సంస్కరణలను ఐఎంఎఫ్ నివేదికలో పేర్కొంది. వస్తు సేవల పన్ను(జీఎస్టీ) అమలు, ద్రవ్యోల్బణం తగ్గింపు లక్ష్యంగా ప్రణాళిక, దివాలా స్మృతి చట్టం, విదేశీ పెట్టుబడుల సరళీకరణ తదితర అంశాలను ఐఎంఎఫ్ వెల్లడించింది. తమ అంచనాలు నిజమైతే భారత్ త్వరలోనే తిరిగి ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా నిలిచే అవకాశం ఉందని తెలిపింది. చైనాను 2018లో 0.7శాతం తేడాతో దాటిపోనుందని తెలిపింది. 2019లో మరో 1.2శాతం వృద్ధిరేటు పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# విజయభాను

## సంపాదకీయం

### ఆయుధ లైంగిక దాడి

ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతిని డెనిస్ ముక్వేజీకి, నాదియా మురద్‌కు ఇవ్వడం యుద్ధాల్లో లైంగికదాడులను ఆయుధంగా మార్చుకున్న హీనమైన సంస్కృతిని అంతంచేసే దిశగా మానవాళి దృఢ దీక్షను వెల్లడిస్తున్నది. లైంగికదాడి స్వభావం, కారణం ఏదైనా గర్హనీయమైనదే. అయితే సైనికుడు ఆక్రమించుకున్న ప్రాంతంలో దొరికిన మహిళపై లైంగికదాడి చేయడం ఒక రకమైనది. ఇందుకు భిన్నంగా యుద్ధాల్లో, జాతుల ఘర్షణల్లో ఎదుటిపక్షాన్ని దెబ్బతీయాలని లేదా ఇతర కారణాల వల్ల లైంగికదాడులను ఒక ఆయుధంగా వాడటం జరుగుతున్నది. అరువై మూడేండ్ల వయసు గల డెనిస్ ముక్వేజి ఒక వైద్యుడు, మానవాతావాది. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో లైంగికదాడికి గురైన మహిళలకు ప్రాణానికి తెగించి నిత్యం వైద్య సేవలు అందిస్తున్నారు. ఇరువై ఐదేండ్ల నాదియా మురద్ ఇరాక్‌లోని అల్ప సంఖ్యాక యాజిదీ తెగకు చెందిన మహిళ. ఐఎస్ఐఎస్ మూకల చేత స్వయంగా లైంగికదాడికి గురైన బాధితురాలు. ఈ మూకల చెర నుంచి తప్పించుకొని ప్రపంచానికి ఈ లైంగిక హింస గురించి, తమ యాజిదీ తెగ బాధల గురించి తెలియచెప్పారు. వీరికి నోబెల్‌శాంతి బహుమతి ఇవ్వడం ద్వారా ఈ తర హా హింసపై ప్రపంచం దృష్టి సారించినట్టయింది. ఇటీవలి కాలంలో నోబెల్ బహుమతి రాజకీయ కారణాలతో ఇస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. కొద్దికాలం కిందట అమెరికా అధ్యక్షు డు ట్రంప్ నోబెల్ బహుమతిని ఆశిస్తున్నాడని, అందుకే ఉత్తరకొరియాతో శాంతి చర్చలకు దిగారని దిగ్భ్రాంతికర కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో ఈ బహుమతికే వన్నె తెచ్చే రీతి లో భూగోళంపైన ఇద్దరు అత్యంత అర్హులను ఈ బహుమతికి ఎంపిక చేయడం ప్రశంసనీయం. ఇరాక్‌లోని కుర్దు ప్రాంతంలో ఉండే యాజిదీ తెగవారు ప్రాచీన కాలపు మతాచారాలను పాటిస్తుంటారు. తూర్పు, మధ్య ఆసియా మతాల లక్షణాల మిశ్రమం ఈ తెగలో కనిపిస్తాయి. అయితే వీరు తమ మతస్తులు కాదనే కారణంగా ఐఎస్ఐఎస్ మూకలు వీరిపై దారుణమైన రీతిలో దాడులు సాగించాయి. మగవారిని హతమారు స్తూ మహిళలను ఎత్తుకపోయి, లైంగిక బానిసలు గా ఉపయోగించుకున్నారు. నాదియా ఇంటిపై దాడిచేసి వృద్ధురాలైన ఆమె తల్లిని, ఆరుగురు సోదరులను హతమార్చి, ఈమెను అపహరించుకుపోయారు. ఆ సందర్భంలో దాదాపు మూడు వేల మంది మహిళలు ఐఎస్ మూకల చెరలో ఉన్నట్టు అంచనా. ఐఎస్ మూకలు విచ్చలవిడిగా ఈ మహిళలపై తమ లైంగికవాంఛను తీర్చుకునేవారు. మూడునెలలు ఈ దుండగుల చెరలో దుర్భరంగా గడిపిన నాదియా తప్పించుకోగలిగారు. సాధారణంగా మహిళలు తమపై జరిగిన లైంగికదాడిని చెప్పుకోవడానికి ఇష్టపడరు. సమా జం వెలివేయడం లేదా లైంగికదాడి బాధితురాలి గా గుర్తింపు పొందడం ఇష్టం ఉండదు. కానీ నాదియా నిర్భయంగా తనపై దాడులను ప్రపంచానికి వెల్లడించారు. యుద్ధ ప్రాంతంలో మహిళలపై లైంగికదాడులు సాగుతున్న తీరును, యాజిదీ తెగవారి దుస్థితిని వెల్లడించారు. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో డెనిస్ ముక్విజీ లైంగికదాడి బాధితులకు చేసిన సేవలు అసాధారణమైనవి. రెండవ కాంగో యుద్ధంగా పేరొందిన ఈ పోరాటంలో ఇరువై ఐదు సాయుధ గ్రూపులు పోరాడుతున్నాయి. తొమ్మిది ఆఫ్రికా దేశాలకు కూడా ఇందులో ప్రమేయం ఉన్నది. ఇప్పటివరకు యాబై నాలుగు లక్షల మందిని బలిగొన్న ఈ పోరాటంలో పెద్ద ఎత్తున మహిళలపై లైంగిక దాడులు సాగుతున్నాయి. ముక్విజీ లైంగికదాడి బాధితులకు సేవ చేయడమే తన ధ్యేయంగా పెట్టుకున్నారు. సామూహిక లైంగికదాడులు సాగడం వల్ల తీవ్రంగా గాయపడిన మహిళలకు రోజుకు సగటున పది శస్త్రచికిత్సలు చేస్తుంటారు. ఇప్పటి వరకు యాభై వేల మందికి పైగా ఆయన చికిత్స చేశారు. శత్రుపక్షాన్ని మానసికంగా దెబ్బతీయడానికి లైంగికదాడిని ఆయుధంగా వాడటం యుద్ధాల్లో జరుగుతుంది. జాతుల కలహాలు తీవ్రమైనప్పుడు, ఒక జాతిని మరో జాతి పూర్తిగా అంతం చేయాలనే రీతిలో పోరాటం సాగుతుంది. ఈ దశలో మగవారిని ఊచకోత కోయడం, మహిళలపై దాడులు చేయడం సాగుతుంది. యుగోస్లావియా ముక్కలైన తర్వాత చెలరేగిన జాతుల కలహాల్లో పెద్ద ఎత్తున లైంగిక దాడులు సాగాయి. మగవారిని ఊచకోత కోసిన తర్వాత మహిళలను శిబిరాలకు తరలించి గర్భవతులను చేసి నెలలు నిండేవరకు బందీలు చేసిన తీరు అంతర్జాతీయ సమాజాన్ని కలవరపరిచింది. అందుకే యుద్ధాల్లో, ఘర్షణల్లో లైంగికదాడులు జరుగకుండా అంతర్జాతీయంగా ప్రజాభిప్రాయాన్ని కూడగట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. అమెరికా సైన్యంలో అందులో మహిళా సైనికులపైనే తోటి సైనికులు లైంగికదాడులు సాగిస్తున్నారనేది గమనార్హం. శత్రువులు, మిత్రులనే భేదం లేకుండా- మహిళలపై లైంగికదాడులను అరికట్టాలనే భావన బలపడుతున్నది.




వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త మన MVV సత్యానారాయణ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 6 గంటల నుండి హ్.బి.కోలని లాస్ట్ బస్ స్టాప్ వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా 9 వ వార్డు ప్రెసిడెంట అపరి వెంకట గిరిబాబు ; నదింపల్లి కృష్ణంరాజు ;ఉమ మహేశ్వరరావు ; నరాల సత్తిబాబు ; పిల్ల వెంకట నాయుడు ;అజీ వెంకట లక్ష్మీ ;శ్రీ రాం చంద్ర ; పళ్ళ శ్రీను నారాయణరావు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

*- జగనన్న నవరత్నాలు ప్రతీ ఒక్కరికీ తెలియజేయాలి*

*- 29వ వార్డు బూత్ కన్వీనర్ల సమావేశంలో డాక్టర్ పివిఆర్*





ద్వారకానగర్ : బూత్‌స్థాయిలో గ్రౌండ్ వర్క్ చేసి పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత బూత్ కన్వీనర్లపైనే ఉందని దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి పిలుపునిచ్చారు. మంగళవారం దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో 29వ వార్డు బూత్ కన్వీనర్ల సమావేశం వార్డు అధ్యక్షురాలు తోట పద్మావతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దక్షిణ సమన్వయకర్త డాక్టర్ పి.వి. రమణమూర్తి మాట్లాడుతూ బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడమంటే పార్టీకి పునాదిని పటిష్టం చేయడం వంటిదని అన్నారు. వార్డులోని అందరు బూత్ కన్వీనర్లు ప్రతి నిత్యం ప్రజలతో మమేకమై ఆయా ఏరియాలలో ఓటరు నమోదు కార్యక్రమాలు నిర్వహించడం, ప్రస్తుతమున్న ఓటరు లిస్టులో తొలగిపోయిన ఓటర్లను మళ్లీ చేర్పించడం వంటి ప్రజోపయోగ కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. జగనన్న నవరత్నాలును అట్టడుగు వర్గాల వారికి చేరే విధంగా ఇంటింటికీ వెళ్లి నవరత్నాలుపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వార్డులలో ఉన్న వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యులంతా సమన్వయంగా పని చేసి రానున్న ఎన్నికల్లో పార్టీ జెండా రెపరెపలాడించాలని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో 29వ వార్డులో ఉన్న 14 మంది బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## న్యాయపోరాటానికే వచ్చా

### జనసేనాని పవన్ కళ్యాణ్

పోలవరం: రాబోయే తరానికి అండగా ఉండటానికి, ఈ తరంతో కలిసి దుష్ట రాజకీయ నాయకులతో పోరాడటానికి జనసేన పార్టీని పెట్టానని పవన్ కళ్యాణ్ అన్నారు. రాజకీయాన్ని వేల కోట్ల రూపాయలతో నిండిపోయిన వ్యాపారం చేశారని విమర్శించారు. తన దగ్గర వేలకోట్లు లేవని, ప్రజల గుండెల్లో ఉన్న స్థానమే తనకు ఆస్తి అని అన్నారు. ప్రజలే తన శక్తి అని ఉద్ఘాటించారు. వేల కోట్ల రూపాయలు ఉన్న ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి కాలేరని, లక్షల కోట్ల రూపాయలు ఉన్న ప్రతి నాయకుడు ప్రధాన మంత్రి కాలేరని ఎద్దేవా చేశారు. ప్రస్తుత వ్యవస్థ అవినీతితో నిండిపోయిందన్నారు.

ప్రజా పోరాట యాత్రలో భాగంగా తూర్పుగోదావరి జిల్లాలో పర్యటిస్తున్న ఆయన మంగళవారం పోలవరం నిర్వాసితులను పరామర్శించారు. పోలవరం ప్రాజెక్టు వల్ల నష్టపోతున్న గ్రామాల్లో పర్యటించారు. అనంతరం పోలవరం గ్రామంలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. నిర్వాసిత గ్రామాల్లో పర్యటించినప్పుడు వాళ్లను తాను ఓట్లు అడగలేదని, వాళ్ల తరపున పోరడటానికి జనసేన అనే పార్టీ ఒకటి వచ్చిందని చెప్పానని పవన్ కళ్యాణ్ తెలిపారు.

భారతదేశానికే గొప్ప పేరు తెచ్చిపెట్టే ప్రాజెక్ట్ పోలవరం. ఏడు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తుంది. ప్రజలకు తాగునీరు, పరిశ్రమలకు నీరు అందుతుంది. అయితే ఈ ప్రాజెక్టు కారణంగా కొన్ని వందల గ్రామాల ప్రజలు నిర్వాసితులు అవుతున్నారు. వారికి అందాల్సిన నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇవ్వడంలేదు. అధికార పక్షం, ప్రతిపక్షానికి చెందిన నాయకులు ప్రజలను త్యాగాలు చేయడానికి సిద్ధంగా ఉండమని చెబుతూ ఉంటారు. కానీ వాళ్ల జీవితాలను మాత్రం త్యాగం చేయరు. ఈ ప్రాజెక్టుకు ఎవరూ వ్యతిరేకం కాదు. నిర్వాసితులు కోరుతున్నదే ఒక్కటే పరిహారం అని పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

పోలవరం నిర్వాసితుల ఆవేదనను తెలియజేయడానికి పవన్ కళ్యాణ్ గతంలో జరిగిన ఓ సంఘటనను ఉదాహరణగా చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జూబ్లీ హిల్స్‌లో రోడ్ల వెడల్పు చేపట్టారని, అప్పుడు ఎంపీగా ఉన్న మైసూరారెడ్డి ఇంటిని కొంత మేర కొట్టేశారని పవన్ చెప్పారు.

## కవి సమయం

### భూదేవి

భూదేవిని నేనేరా!
బాధలు చరించేదినేనేరా!
పుట్టింటి అలవాట్లు వదిలి
మెట్టింట్లో అనుభవాలు, అగచాట్లు
చవిచూడాలిరా!
అది మీ మంగజాతికి లేదురా!
'భూదేవి'
ప్రేమ - ప్రేమ అని వలవేస్తావు
ప్రేమిస్తే ఒక తప్పు
ఒట్టి మనిషిని చేసి
బాధలు పడు అని వదిలేస్తావు
ప్రేమించకపోతే ఇంకోతప్పు
యాసైడ్ దాడులు జరిపి
మా బ్రతుకులు బుగ్గిపాలు చేస్తావు
మీ మగజాతి కొందరి బుద్ధి
'భూదేవి'
నాతిచరామి అంటావు
అణా -పరక పసుపుతాడు కడతావు
నిండు నూరేళ్ల జీవితం
ప్రసాదిస్తానంటావు
వ్యసనాలకు బానిలౌతావు
వరకట్నం తెమ్మంటావు
ఉరిత్రాడు బిగిస్తావు
పుట్టెడు శోకం పెడతావు
ఐదోతనాన్ని దూరం చేస్తావు
'భూదేవి

\- యల్. సిద్ధు
సెల్ : 7702977293

## పంచాంగం

మాసం : ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి ఉ.7.50; చిత్త మ.12.32; సా.వ.6.06ల 7.42.

బుధవారం 10-10-2018

**మేషం** : దైవ, సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. కిరాణా, ఫ్యాన్సీ, మందులు, వ్యాపారస్తులకు ఆశాజనకం. మధ్య మధ్య వైద్య సేవ తప్పదు. ప్రేమికుల మధ్య నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఎప్పటి నుంచో వాయిదా పడుతున్న వస్తున్న పనులు పునఃప్రారంభించాలనే ఆలోచన స్ఫురిస్తుంది.

**వృషభం** : ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఆకస్మిక ఖర్చులు ఆందోళన కలిగిస్తాయి. నిరుద్యోగులకు కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. స్త్రీలకు వాహనం నడుపునపుడు మెళకువ అవసరం. ఆడిటర్లకు, అకౌంట్స్ రంగాల వారికి పనిభారం అధికంగా ఉంటుంది.

**మిథునం** : గృహంలో మార్పులు, చేర్పులు చేస్తారు. బ్యాంకింగ్ వ్యవహారాలలో పనులు మందకొడిగా సాగుతాయి. చిన్నతరహా పరిశ్రమలలో వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఖర్చులు పెరగటంతో రుణ యత్నాలు, చేబదుళ్లు స్వీకరిస్తారు.

**కర్కాటకం** : ఒక ముఖ్య విషయమై న్యాయసలహా పొందవలసి వస్తుంది. బిల్లులు చెల్లిస్తారు. ప్రణాళికా బద్ధంగా వ్యవహరించి అనుకున్నది సాధిస్తారు. అనుకోకుండా ఏర్పడిన ఒక స్నేహబంధం భవిష్యత్‌లో మీకు మంచే చేస్తుంది. సంతానం విద్య, ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరుస్తారు. ఖర్చులు సామాన్యం.

**సింహం** : ఉద్యోగస్తులు ఎదురుచూస్తున్న ప్రమోషన్ అందుకుంటారు. మొండి బాకాయిలి వసూలు కాగలవు. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగనైనా సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. కుటుంబ విషయాలు, ఆర్థిక లావాదేవీలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు.

**కన్య** : బంధువుల రాక కొంత అసౌకర్యాన్ని కలిగిస్తుంది. హోటల్, క్యాటరింగ్ పనివారలకు ఆశాజనకం. నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగుతాయి. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైన సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. పత్రిక, ప్రైవేటు సంస్థలలో వారికి మార్పులు అనుకూలిస్తాయి.

**తుల** : కీలకమైన వ్యవహారాలలో తీసుకున్న నిర్ణయాల వల్ల కష్టనష్టాలు ఎదుర్కొంటారు. దూర ప్రయాణాలలో మెళకువ అవసరం. తలపెట్టిన పనుల్లో ఒకింత జాప్యం, చికాకు తప్పదు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త అవసరం. ఆత్మీయుల నుంచి సహాయాన్ని పొందుతారు.

**వృశ్చికం** : విద్యార్థులు అతి కష్టం మీద పై చదువులకు అవకాశం లభిస్తుంది. మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. చేతి వృత్తుల వారికి ఓర్పు, నేర్పు ఎంతో అవసరం. నూతన పరిచయాలు ఏర్పడతాయి.

**ధనుస్సు** : వాహనం నడుపునపుటలో మెళకువ అవసరం. రాజకీయ నాయకులకు పదవి సమస్యలు అధికమవుతాయి. మిత్రుల సహకారంచో ఓ సమస్యను సునాయాసంగా పరిష్కరిస్తారు. కంప్యూటర్ రంగాల వారికి పురోభివృద్ధి. ఇచ్చిపుచ్చుకునే వ్యవ హారాలు, వాణిజ్య ఒప్పందాల్లో మెళకువ వహించిండి.


**మకరం** : సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాలు గూర్చి తగాదాలు రావచ్చు. దైవ కార్యాలలో పాల్గొంటారు. రావలసిన ధనం చేతికందకపోవడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరగలదు. నిరుద్యోగులకు ఎప్పటి నుంచో వాయిదా పడుతూ వస్తున్న పనులు పునఃప్రారంభించాలనే ఆలోచన స్ఫురిస్తుంది.

**కుంభం** : దంపతుల మధ్య అవగాహన కుదరదు. మీ యత్నాల్లో ఆలస్యం గానైనా మంచి ఫలితాలు లభిస్తాయి. కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. స్త్రీలు అదనపు సంపాదన దిశగా ఆలోచన చేస్తారు.

**మీనం** : కొత్తగా చేపట్టిన వ్యాపారాల్లో క్రమేణా నిలదొక్కుకుంటారు. ప్రముఖులతో ముఖ్య వ్యవహారంపై సంప్రదింపులు జరుపుతారు. రుణ యత్నాల్లో ఆటంకాలు తొలగిపోతాయి. రావలసిన ధనం చేతికందుతుంది. గృహంలో దైవ కార్యక్రమాలుచేయుట వంటి శుభపరిణామాలు ఎదుర్కొంటారు. స్త్రీలకు పనిభారం అధికం.

## ఈ కోనేటి తీర్థాన్ని స్వీకరిస్తే చాలు..

### సంకీర్తన




భగవంతుడి అనుగ్రహంతో అక్కడ ఆవిర్భవించిన తీర్థాలు మహిమాన్వితమైనవిగా చెప్పబడుతుంటాయి. అలాంటి క్షేత్రాలలో ఒకటిగా 'శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి' క్షేత్రం కనిపిస్తుంది. నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి మండలం 'గోపాలపల్లి' గ్రామంలో గల కొండపై ఈ స్వామి కొలువై వున్నాడు. స్వామివారి పేరుమీదనే ఈ గ్రామానికి ఈ పేరు వచ్చిందని అంటారు.

నల్గొండ జిల్లాలో గల ప్రాచీనమైన క్షేత్రాలలో ఈ వేణుగోపాల స్వామి ఆలయం ముందువరుసలో కనిపిస్తుంది. స్వామివారు స్వయంభువుగా ఆవిర్భవించడం వలన, ఈ క్షేత్రం ఎంతో విశిష్టమైనదనీ .. మరెంతో మహిమాన్వితమైనదని చెబుతుంటారు. పూర్వం ఎంతోమంది మునులు ఈ కొండపై స్వామివారిని సేవిస్తూ ఉండేవారని అంటారు.

ఇక్కడ కనిపించే 'మంత్ర బావి'ని గురించి ప్రత్యేకంగా చెప్పుకుంటారు. స్వామివారి పాద స్పర్శతో ఇక్కడ జలం ఉబికి వచ్చి కోనేరుగా మారిందని అంటారు. ఈ కోనేరునే 'మంత్ర బావి' అని పిలుస్తుంటారు. వివిధ రకాల అనారోగ్యాలతో బాధపడేవాళ్లు ఈ కోనేటిలోని నీటిని స్వీకరిస్తుంటారు. స్వామివారి పాద తీర్థం కనుక, వెంటనే ఫలితం కనిపిస్తుందని విశ్వసిస్తుంటారు. మంత్రం వేసినట్టుగా ఫలితాన్ని చూపుతుంది కనుక, ఈ కోనేరును 'మంత్ర బావి'గా చెప్పుకుంటూ వుంటారు. రామలింగేశ్వరుడితో కలిసి వేణుగోపాలుడు పూజాభిషేకాలు అందుకునే ఈ క్షేత్రాన్ని చూసితీరవలసిందే.

### లక్ష్మీదేవి నామస్మరణ ఫలితం

జీవితంలో ప్రతి ఒక్కరూ ఒక్కో మెట్టూ ఎక్కుతూ అభివృద్ధిని సాధించాలని అనుకుంటారు. అందుకు అవసరమైన ప్రయత్నాలను కొన సాగిస్తూనే వుంటారు. ఎవరికైనా సరే అవసరాలు తీరాలన్నా .. అభివృద్ధిని సాధించాలని వున్నా అందుకు ఆర్థికపరమైన స్థిరత్వం ఎంతో అవసరం. ఆర్థికంగా బలంగా .. స్థిరంగా ఉన్నప్పుడే, ఏ పని చేయడానికైనా కావలిసిన ధైర్యం .. ఉత్సాహం కలుగుతుం టాయి.



లేదంటే ఆశయాన్ని సాధించే అవకాశం లేక నిరాశకి లోనుకావలసి వుంటుంది.

ఇలాంటి పరిస్థితుల్లో నుంచి బయట పడటానికి లక్ష్మీదేవి అనుగ్రహం అవసరమవుతుంది. అందుకే అంతా ఆ తల్లిని పూజిస్తుంటారు .. భక్తి శ్రద్ధలతో సేవిస్తుంటారు. లక్ష్మీదేవి కరుణా కటాక్షాల కోసం .. అంతా ఆమెకి ఇష్టమైన విధంగా పవిత్రమైన జీవితాన్ని గడపడానికి సిద్ధపడుతుంటారు. ప్రతి శుక్రవారం పూజా మందిరంలోని అమ్మవారిని పూజించడమే కాకుండా, అమ్మవారి ఆలయాలను దర్శిస్తుంటారు.

అయితే పూజా సమయంలో మాత్రమే కాకుండా, అనునిత్యం ఆ తల్లి నామాన్ని స్మరించడం వలన కూడా విశేషమైన ఫలితాలు కలుగుతాయని ఆధ్యాత్మిక గ్రంధాలు చెబుతున్నాయి.

తన నామాన్ని సదా ఎవరైతే స్మరిస్తూ ఉంటారో, వాళ్ల వెన్నంటే తాను ఉంటానని అమ్మవారే సెలవిచ్చినట్టుగా ఆధ్యాత్మిక గ్రంధాలు స్పష్టం చేస్తున్నాయి. అమ్మవారి నామాన్ని భక్తి శ్రద్ధలతో ఎవరైతే సదా స్మరిస్తూ వుంటారో, వారి మనోభీష్టాలు నెరవేరడానికి అవసరమైన అవకాశాలను అమ్మవారు కల్పిస్తుందని చెప్పబడుతోంది. అమ్మవారి ప్రీతిని పొందితే .. ఆ తల్లి ఆ ఇంట స్థిరంగా వుండి పోతుందని స్పష్టం చేయబడుతోంది.